పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 76 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 17-6-2026 పేజీలు 12 వెల 5/-


## గురుకులాల్లో రూ.2,000 కోట్ల కుంభకోణం

**హరీశ్‌రావు ఆరోపణలు**

- మానకొండూరులో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం
- ప్రభుత్వంపై మాజీ మంత్రి తీవ్ర విమర్శలు
- రైతులు, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల ప్రస్తావన



**కరీంనగర్, జూన్ 16**

గురుకుల విద్యాసంస్థల్లో రూ.2,000 కోట్ల కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు ఆరోపించారు. మానకొండూరు నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గురుకులాల్లో బట్టలు, బూట్ల కొనుగోళ్లకు రూ.1,200 కోట్లు, ఆహార సరఫరాలకు సంబంధించిన ఉప్పు, పప్పు, కోడిగుడ్ల టెండర్లకు మరో రూ.800 కోట్లతో ఒప్పందాలు కుదిరాయని, ఈ అంశాలపై తాను మాట్లాడితే సంబంధిత మంత్రులు సవాళ్లు విసురుతున్నారని అన్నారు.

## కిషన్ రెడ్డీ.. నేను రెడీ!

### మెట్రోపై అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించండి

- **మేమేమీ కేంద్రం నుంచి దానం అడగట్లే**
- **ఒప్పందం ప్రకారం రుణం విడుదల చేయాలని అడుగుతున్నాం**
- **అనుమతులు ఆలస్యమైతే.. సొంత నిధులు, రుణాలతోనే ముందుకు**
- **అందుకు అవసరమైన ముందస్తు అనుమతులను వెంటనే ఇప్పించాలి**
- **కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ లేఖ**

**హైదరాబాద్, జూన్ 16**

"మెట్రో మొదటి దశకు ఐఆర్ఎఫ్‌సీ రుణం; రెండో దశకు అనుమతుల విషయంలో మరింత జాప్యం చేయవద్దు. వీటిపై చర్చించేందుకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో వెంటనే సమావేశం ఏర్పాటు చేయించండి. సంబంధిత ఒప్పందాలు, ఆధార పత్రాలు, అధికారులతో కలిసి ఆ సమావేశానికి హాజరై అన్ని వివరణలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా" అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ నుంచి కేంద్రంలో సీనియర్ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ఈ విషయంలో బాధ్యత తీసుకుని ఐఆర్ఎ?ఫసీ ద్వారా మంజూరైన రుణం విడుదలయ్యేలా చూడాలని పేర్కొన్నారు. మెట్రో ఫేజ్-2ను కేంద్రం-రాష్ట్రం 50:50 జాయింట్ వెంచర్‌గా ఆమోదించాలని కోరుతున్నామని, ఒకవేళ అనుమతులు ఆలస్యమైతే, రాష్ట్ర ప్రభుత్వం తన సొంత వనరులు, సంస్థాగత రుణాల ద్వారా ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అందుకు అవసరమైన ముందస్తు అనుమతులను ఆలస్యం లేకుండా కేంద్రం నుంచి ఇప్పించాలని కోరారు. "హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 మూడు కారిడార్లలో 69 కిలోమీటర్ల మేర ప్రయాణికులకు సేవలందిస్తోంది. పెరిగిన జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2 ప్రతిపాదనలను కేంద్రానికి సమర్పించింది. మొత్తం ఏడు కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మార్గమిది. సుమారు రూ.38,595 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రతిపాదనలు ఇచ్చింది. అయితే, ఫేజ్-1 ప్రైవేటు నిర్వహణలో ఉండటం, ఫేజ్-2 వేరే సంస్థాగత విధానంలో అమలు చేయనుండడంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ తెలిపిన అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మకంగా స్వీకరించింది. మొత్తం మెట్రో వ్యవస్థ ఒకే నెట్‌వర్క్‌లో నడిచేందుకు వీలుగా ఫేజ్-1ను కొనుగోలు చేసే అసాధారణ నిర్ణయం తీసుకున్నాం. ఫేజ్-1 స్వాధీన ప్రక్రియలో ఈక్విటీ కొనుగోలుకు రూ.1,461.47 కోట్లు, ప్రాజెక్టు అప్పుల రీఫైనాన్సింగ్‌కు రూ.13,538.53 కోట్లు కలిపి మొత్తం రూ.15,000 కోట్ల లావాదేవీలున్నాయి. ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ పారదర్శకంగా నిర్వహించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం తన తరపున యూపీఎంఆర్‌సీఎల్ ఎండీ సుశీల్‌కుమార్‌ను సభ్యుడిగా నామినేట్ చేసింది. ప్రాజెక్టును పూర్తిగా పరిశీలించి.. ఆడిట్ తదితర ప్రక్రియలను పూర్తి చేసి ఐఆర్ఎఫ్సీ రుణం మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చింది. ఆర్‌బీఐ ద్వారా డైరెక్ట్ డెబిట్‌కు అంగీకరించింది. ఐఆర్ఎఫ్‌సీ షరతుల ప్రకారం మొదటి విడత నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.84.32 కోట్ల అప్‌ఫ్రంట్ ఫీజు చెల్లించింది. ఈక్విటీ రూ.1,461.47 కోట్లు ఇప్పటికే ఎస్క్రో ఖాతాలో జమ చేసింది. ఈ ఒప్పందాలన్నీ పూర్తయ్యాక, అన్ని షరతులు నెరవేర్చాక జూన్ 15న రావాల్సిన మొదటి విడత రుణం విడుదల కాలేదు" అని ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం దానం అడగటం లేదని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఐఆర్ఎ?ఫసీ రుణాన్ని విడుదల చేయించాలని కోరుతున్నామని పేర్కొన్నారు.



## హైదరాబాద్ మెట్రోకు కేంద్ర సహకారం కొనసాగుతుంది

- ప్రాజెక్టులు అడ్డుకునే సంస్కృతి బీజేపీది కాదన్న కేంద్ర మంత్రి
- మెట్రోపై రేవంత్ వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం

**న్యూఢిల్లీ, జూన్ 16**

హైదరాబాద్ మెట్రో విస్తరణ, తెలంగాణ అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్టులకు అందిస్తున్న విధంగానే హైదరాబాద్ మెట్రోకు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు. మెట్రో ఫేజ్-1 కోసం కేంద్రం ఇప్పటికే రూ.1,250 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందన్నారు. తెలంగాణ కావున లేదా కిషన్ రెడ్డి వద్దంటే ప్రాజెక్టులు ఆగిపోతాయనడం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రికి తగవని వ్యాఖ్యానించారు. తాము రేవంత్ రెడ్డికి కాదు, తెలంగాణ ప్రజలకు జవాబుదారీ అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను వ్యక్తిగతంగా పోరాడిన విషయాన్ని గుర్తు చేసిన కిషన్ రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి కోసం గత 12 ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందన్నారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తమకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రైల్వే అభివృద్ధి అంశంపై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థన కోసం ఎదురుచూడకుండా కేంద్రం బాధ్యతగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2 విషయంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం సహకరించలేదని, అయినప్పటికీ కేంద్రం ముందడుగు వేసి ప్రాజెక్టును ప్రారంభించిందని తెలిపారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి కీలక ప్రాజెక్టులను కూడా కేంద్రం తీసుకొచ్చిందన్నారు. ఎన్‌సీడీసీ ద్వారా తెలంగాణకు భారీగా ఆర్థిక సహాయం అందించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రూ.37 వేల కోట్లు మంజూరు కాగా, ఇప్పటికే రూ.34 వేల కోట్లు రాష్ట్రానికి విడుదలైనట్లు చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు అవసరమైన ఏడీబీ రుణాలకు కేంద్రం ఎన్‌వోసీ ఇచ్చిందని తెలిపారు.



## చిన్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం అండ

- పెండింగ్ బిల్లులు దశలవారీగా చెల్లింపు
- కాంట్రాక్టర్లతో ఉప ముఖ్యమంత్రి భేటీ
- 'చలో హైదరాబాద్' కార్యక్రమం వాయిదా



**హైదరాబాద్, జూన్ 16**

రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లతో సమావేశమైన ఆయన, వారి సమస్యలు, పెండింగ్ బిల్లుల అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరంగా విన్న ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి సంబంధించిన పెండింగ్ బిల్లులన్నింటినీ దశలవారీగా పూర్తిగా చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. కాంట్రాక్టర్లకు రావాల్సిన బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందని తెలిపారు.

## ఎస్ఐఆర్‌పై బీఎల్ఏలకు అవగాహన శిక్షణ

- సంగారెడ్డిలో శిక్షణ శిబిరం నిర్వహణ
- ఓటరు జాబితా సవరణపై సూచనలు
- ప్రతి కార్యకర్తకు అవగాహన అవసరం



**సంగారెడ్డి, జూన్ 16**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన బీఎల్ఏల అవగాహన, శిక్షణ శిబిరంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## ఇరాన్‌కు డబ్బులేమీ ఇవ్వట్లేదు



**వాషింగ్టన్/ టెహ్రాన్, జూన్ 16:**

శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు అమెరికా సుమారు రూ.2,900 కోట్లు (300 మిలియన్ డాలర్లు) చెల్లిస్తోందంటూ వచ్చిన వార్తలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఖండించారు. అవి పూర్తిగా తప్పుడు వార్తలని, ఇరాన్‌కు అమెరికా ఏమీ చెల్లించడం లేదని పేర్కొన్నారు. అంతేకాదు ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధం సమకూర్చుకోబోమని మాటిచ్చిందని తెలిపారు. ఇరాన్‌కు సంబంధించి మంగళవారం ఆయన ట్రూత్ సోషల్‌లో పలు పోస్టులు పెట్టారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 దేశాల సదస్సు సందర్భంగా పలు వ్యాఖ్యలు చేశారు. లెబనాన్ విషయంలో ఇజ్రాయెల్ వ్యవహరిస్తున్న తీరును ట్రంప్ మరోసారి తప్పుబట్టారు. లెబనాన్, హెజ్బొల్లా విషయంలో ఇజ్రాయెల్ వ్యవహరించిన తీరు తనకు నచ్చలేదని, ఇది అంతులేని వ్యవహారంగా మారుతోందని వ్యాఖ్యానించారు. ఇదిలా కొనసాగితే ఇరాన్‌తో ఒప్పందంపై వ్యతిరేక ప్రభావం పడుతుందని స్పష్టం చేశారు. "అమెరికా లేకపోతే.. నేను లేకపోతే.. ఇజ్రాయెల్ అనేదే ఉండేది కాదు.. ఎందుకంటే వారికోసం నేను చేసినంతగా అమెరికా అధ్యక్షుడెవరూ చేయలేదు. లెబనాన్‌పై దాడులు చేసిన సమయం నాకు నచ్చలేదు. అంత తీవ్రస్థాయిలో దాడులు చేయడం కూడా నచ్చలేదు. అవసరానికి మించి, దారుణంగా దాడులు చేశారు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇలా అందరినీ చంపకుండా ఇజ్రాయెల్ లక్ష్యాన్ని సాధించలేకపోతే.. హెజ్బొల్లా అంశాన్ని సిరియాకు వదిలేయాలని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు ఇప్పటికే ఈ సూచన చేశానని, నిజానికి సిరియా ఈ పనిని మరింత సమర్థవంతంగా చేయగలదని భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఇక ఇరాన్‌తో ఒప్పందాన్ని అమెరికా చట్టసభ కాంగ్రెస్‌కు సమీక్ష కోసం పంపేందుకు సిద్ధమని, దానిని ఆమోదించకుండా ఎవరు ఉంటారని వ్యాఖ్యానించారు. ఒప్పందంపై సంతకం చేసేందుకు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని బృందం స్విట్జర్లాండ్‌కు వెళుతోందని, శుక్రవారం ఒప్పందం వివరాలు విడుదల చేస్తామని తెలిపారు. మరోవైపు వలసదారులపై అమెరికా అధ్యక్షుడు మరోసారి విమర్శలు గుప్పించారు. మూడో ప్రపంచ (పేద) దేశాల నుంచి ప్రజలను రానిస్తే.. అమెరికా కూడా వేగంగా పేద దేశంగా మారుతుందని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ఈ విషయంలో మనం చేసేదేమీ ఉండదని 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు.

**ఇజ్రాయెల్ లెబనాన్ నుంచి వైదొలగాల్సిందే: ఇరాన్**

అమెరికాతో యుద్ధానికి ముగింపు పలికే తాత్కాలిక శాంతి ఒప్పందం అమలుకావాలంటే లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగాల్సిందేనని ఇరాన్ స్పష్టం చేసింది. "దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ ఆక్రమణ కొనసాగడం ఒప్పందాన్ని దెబ్బతీస్తుంది. లెబనాన్‌లో ఆక్రమించిన ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ వైదొలగకపోతే.. యుద్ధం పూర్తిగా ముగిసినట్టు కాదు.." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు.

**ఇజ్రాయెల్ తీరుతో గందరగోళం..**

ఇరాన్‌తో తాత్కాలిక శాంతి ఒప్పందంపై డిజిటల్‌గా సంతకాలు అయ్యాయని, శుక్రవారం స్విట్జర్లాండ్‌లో ఇరుదేశాల ప్రతినిధులు సంతకాలు చేస్తారని ట్రంప్ ప్రకటించడం, ఇరాన్ ధ్రువీకరించడం తెలిసిందే. కానీ ఆ ఒప్పందంలోని అంశాలు ఏమిటన్నది ఇప్పటివరకు బయటికి రాలేదు. ఇజ్రాయెల్ ఈ ఒప్పందంలో భాగం కాకపోయినా.. ఇరాన్‌పై అమెరికా యుద్ధంలో కీలక భాగస్వామి. అదే సమయంలో ఇరాన్‌కు మద్దతిస్తున్న హెజ్బొల్లాపై అణచివేస్తామంటూ లెబనాన్‌లోని పలు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించింది.

# సీతారామ ప్రాజెక్ట్‌తో పినపాక రైతాంగానికి కొత్త ఆశలు

**- మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 16(మీడియా టుడే):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ కాలువకు అనుబంధంగా చేపడుతున్న మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, సాంకేతిక అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, రైతులకు సాగునీరు త్వరితగతిన అందేలా పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్ట్ పినపాక నియోజకవర్గ వ్యవసాయ రంగానికి జీవనాడిగా మారనుందని అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు రైతుల ఆదాయం పెరిగి వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.అశ్వాపురం మండలంలోని సంద్రలబోడు, అమెర్ద గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలకు చెందిన చెరువులు, కుంటలకు సీతారామ ప్రాజెక్టు నీటిని అందించేందుకు విస్తరణ పనులకు అవసరమైన ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. త్వరలోనే ఆయా పనులను ప్రారంభించి గ్రామాలకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పినపాక నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రైతుల అభ్యున్నతే తమ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు,తహశీల్దార్స్వార్య ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి,ఊసా అనిల్ కుమార్,తుక్కాని మధుసూదన్ రెడ్డి,సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి

**- డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్**

**వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలతో సమీక్ష సమావేశం**

**మాతా--శిశు ఆరోగ్యం, సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 16(మీడియా టుడే):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి వైద్యాధికారి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ప్రసూతి పూర్వ సేవలు అందించడం, అధిక ప్రమాద గర్భిణీలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేయడం, సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచడం, మాతృ--శిశు మరణాలను తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు రక్తహీనత, సికిల్ సెల్ అనీమియా నివారణ చర్యలను విస్తృతంగా అమలు చేయాలని ఆదేశించారు.అలాగే మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులతో పాటు క్షయవ్యాధి, కుష్ఠ వ్యాధి, డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించి దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలని, యాంటీ లార్వల్ ఆపరేషన్లు నిర్వహిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతో పాటు హెచ్‌పీవీ టీకా, పల్స్ పోలియో, స్టాప్ డయేరియా కార్యక్రమాలను విజయ వంతం చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులు, నివేదికలు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు ఆరోగ్య విద్య అందించేందుకు ఐఈసీ, బీసీసీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని ఆరోగ్య కేంద్రాలు సిద్ధంగా ఉండాలని, వైద్యాధికారులు గ్రామాలను తరచుగా సందర్శిస్తూ ఆరోగ్య కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించిన డీఎంహెచ్‌వో, సిబ్బంది కొరత ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో భర్తీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత సాధారణ బదిలీల్లో సబ్ సెంటర్లు కేటాయించని 54 మంది ఏఎన్‌ఎంలకు ఈ నెల 18న డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయం, కొత్తగూడెంలో కమిషనర్ ఆదేశాల మేరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా. శ్రీధర్, డా. సాయి కళ్యాణ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ప్రసాద్, డా. ప్రతాప్, డా. రాందాస్, డా. రాకేష్, డా. దినేష్, డా. హరీష్, వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటును కాపాడే బాధ్యత బూత్ కమిటీలదే

**ఎస్ఐఆర్ ప్రక్రియ, డిజిటల్ సభ్యత్వ నమోదుపై బీఆర్ఎస్ శ్రేణులకు అవగాహన కార్యక్రమం**

**బూత్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి పువ్వాడ,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి :** ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చూస్తూ, అర్హత కలిగిన ప్రతి ఓటును కాపాడాల్సిన బాధ్యత బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యులపైనే ఉందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా పార్టీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్)లో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ), డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలపై బూత్ కమిటీ సభ్యులకు విస్తృత స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌లతో పాటు ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలకు సమగ్ర అవగాహన కార్యక్రమశీఈ సమావేశంలో ప్రధానంగా రఘునాథపాలెం మండలం, ఖానాపురం హవేలీ మండలం, ఖమ్మం టూ టౌన్ ప్రాంతాలకు చెందిన బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ విధివిధానాలు, డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదును ఎలా సులభతరంగా చేపట్టాలనే అంశాలపై నాయకులు వారికి సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంచుకుని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.అంతే కాకుండా ఓటర్లకు అవసరమైన ధ్రువపత్రాలు లేనట్లయితే, వారికి అండగా నిలిచి ఆ పత్రాలను సమకూర్చడంలో బూత్ కమిటీలు సహాయపడాలని,2002 ఓటరు జాబితా ఆధారంగా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన పత్రాలను నిర్ణీత గడువులోపు అధికారులకు సమర్పించేలా చూడాలని ఓటరు జాబితాలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నట్లయితే వాటిని వెంటనే గుర్తించి సరిచేసే చర్యలు చేపట్టాలని నాయకులు సూచించారు. పార్టీ శ్రేణులకు పూర్తి స్థాయిలో భరోసఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ప్రజలకు, కార్యకర్తలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే లోపాలను,సమస్యలను అధిగమించేందుకు ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. బూత్ స్థాయి నాయకులకు గానీ, ఓటర్లకు గానీ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, సమస్యల పరిష్కారానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన అభయమిచ్చారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుంచి గల్లంతు కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదానికి తెలంగాణలో చోటులేదు

**ట్రంప్ పేరును రహదారికి పెట్టడం సిగ్గుచేటు**

**డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లాకార్యదర్శి- బొడ్డు మధు**




**నేలకొండపల్లిజూన్ 16 మీడియా టుడే** హైదరాబాద్ నగరంలోని అమెరికా రాయబారి కార్యాలయం సమీప రహదారికి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. జూన్ 23న "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా ఆ రహదారిని ప్రారంభించనున్నట్లు వెలువడుతున్న వార్తలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానపరిచే చర్య.తెలంగాణ నేల చరిత్ర అనేది రాజ్యాధికారం, దోపిడీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాల చరిత్ర. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం నుండి, నీళ్లు--నిధులు--నియామకాల కోసం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు ఈ నేల ప్రజలు స్వాభిమానం కోసం పోరాడారు. సామాన్య ప్రజల హక్కుల కోసం విద్యార్థులు, యువజనులు, కార్మికులు, రైతులు తమ ప్రాణాలను అర్పించిన నేల తెలంగాణ. అలాంటి పోరాటాల చరిత్ర కలిగిన రాష్ట్రంలో విదేశీ సామ్రాజ్యవాద శక్తుల ప్రతినిధుల పేర్లను ప్రజా స్థలాలకు పెట్టడం తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని అవమానించడం తప్ప మరొకటి కాదు.అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై రాజకీయ, ఆర్థిక, సైనిక ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ అనేక దేశాల్లో యుద్ధాలు, ఆంక్షలు ద్వారా ప్రజల జీవితాలను దెబ్బతీసింది. వియత్నాం నుండి ఇరాక్ వరకు, లాటిన్ అమెరికా నుండి పశ్చిమ ఆసియా వరకు అమెరికా జోక్యాల వల్ల లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ప్రపంచ దేశాల సహజ వనరులను, మార్కెట్లను బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే విధానానికే అమెరికా సామ్రాజ్యవాదం ప్రతీక.డొనాల్డ్ ట్రంప్ పాలనలో మైనార్టీలు, వలసదారులు, విద్యార్థులు, ఉద్యోగులపై వివక్షాత్మక విధానాలు అమలయ్యాయి. మత విద్వేషాలు, జాతి విద్వేషాలకు ప్రోత్సాహం లభించింది. అలాంటి వ్యక్తి పేరును హైదరాబాద్ నగరంలో రహదారికి పెట్టడం తెలంగాణ ప్రజాస్వామ్య, లౌకిక విలువలకు పూర్తిగా విరుద్ధం.తెలంగాణ ప్రజలు ఎప్పుడూ దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా నిలబడ్డారు.కాబట్టి అమెరికా సామ్రాజ్యవాదానికి ప్రతీకగా నిలిచిన నాయకుడి పేరును ప్రజలపై రుద్దే ప్రయత్నాన్ని డివైఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ చరిత్రకు, సంస్కృతికి, ప్రజా ఉద్యమాలకు సేవలందించిన మహనీయుల పేర్లను మాత్రమే ప్రజా స్థలాలకు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే ప్రజాసంఘాలు, విద్యార్థి-యువజన సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ హెచ్చరిస్తోంది.

# 8వ వార్డులో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**మీడియా టుడే షాద్నగర్ 16 జూన్** ఈరోజు 8వ వార్డులోని ప్రాథమిక పాఠశాల, ఆర్టీసీ కాలనీలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీ బి.ఎస్. సుధీర్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి. రజిత, ఉపాధ్యాయ బృందం సమక్షంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీ దేవమ్మ, మాధవ చారి, వనజ, ధనలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి శుభారంభంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# గ్రంథాలయం లో పుస్తకాలను పరిశీలిస్తున్న సర్పంచ్

**గ్రంథాలయం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 16:** గ్రంథాలయాలను విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళ వారం రోజు మండల కేంద్రంలో నీ గ్రంథాలయం ను ఆమె ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్వహణ మెరుగు పడాలని సిబ్బందికి సూచించారు. స్థానిక ఎమ్మెల్యే యశ శ్వినిరెడ్డి దృష్టికి ఇక్కడి సమస్యలను తీసుకుపోయి గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ద్వారా మరిన్ని సౌకర్యాలను పాఠకులకు అందిస్తామని తెలిపారు. ఆన్ డిమాండ్ ద్వారా పాఠకులకు కావలసిన పుస్తకాలు అందుతాయని ఇట్టి సేవలకు గాను సభ్యత్వ నమోదును చేసుకోవాలని కోరారు. తాగు నీరు కరెంట్ సరఫరా, మూత్ర శాల నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన గౌస్ పాషా ను ఉరితీయాలి

**మాజీ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు**

**ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మానవ మృగాన్ని వెంటనే ఉరితీయాలి**

**మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలి**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి** ఖమ్మం లో మైనర్ బాలికపై లైంగిక దాడి, హత్యయత్నం చేసిన మానవ మృగం గౌస్ పాషా ను తెలంగాణ ప్రభుత్వం ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడు ను వెంటనే ఉరితీయాలనీ కోరుతూ, మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్, వాకర్స్ సంఘం మాజీ అధ్యక్షులు బుడిగం శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి నిందితుడు గౌస్ ను ఉరి తీయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి వైరా రోడ్ సిగ్నల్ పాయింట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాకం శ్యామ్ బాబు, విజయ్, దామోదర్ రెడ్డి, రామనాధం, నరసింహారావు, సుదర్శన్, జక్కుల వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, వీరబాబు, గంధం కోటేశ్వరరావు, మాదవి, సంధ్య, కిరన్మయి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రాజెక్టు అసోసియేట్ అవకాశం

**పరిశోధనా ప్రాజెక్టు కింద దరఖాస్తులను**

**ఆహ్వానిస్తున్న ప్రధాన పరిశోధకురాలు**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 16 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వారి అడ్వాన్స్డ్ రీసెర్చ్ గ్రాంట్ (ఏఆర్జీ) పథకం ద్వారా నిధులు సమకూర్చే ఒక ప్రతిష్ఠాత్మక పరిశోధన ప్రాజెక్టు కింద ప్రాజెక్ట్ అసోసియేట్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.'టమాటా మొక్కల వ్యాధికారకాలను ఎదుర్కోవడానికి నియంత్రిత శిలీంధ్రనాశక పంపిణీ కొరకు ప్రేరక-ప్రతిస్పందన జీవఅనుకరణ సిలికా-చిటోసాన్ నానో వాహకాలు' అనే శీర్షికతో ఈ పరిశోధన ప్రాజెక్టును చేపడుతున్నా మన్నారు. అధునాతన నానోటెక్నాలజీ ఆధారిత పరిష్కారాల ద్వారా మొక్కల వ్యాధుల నిర్వహణ కోసం వినూత్నమైన, సుస్థిరమైన పద్ధతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన ప్రాజెక్టు గీతం హైదరాబాదు ప్రాంగణంలో, ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ టి.స్వరూప రాణి, సహ-ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ గౌసియా బేగం పర్యవేక్షణలో నిర్వహించను న్నారు. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, వ్యవసాయ శాస్త్రాలు, బయోకెమిస్ట్రీ, నానోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ లేదా సంబంధిత విభాగాలలో ఎమ్మెస్సీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. మొక్కల శిలీంధ్ర వ్యాధికారకాలను నిర్వహించడం, నానోమెటీరియల్ సంశ్లేషణ, లక్షణాల నిర్ధారణ, గ్రీన్ హౌస్ ప్రయోగాలు, మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్ లలో అనుభవం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నియామకం ప్రారంభంలో ఒక ఏడాదికి ఉంటుందని, సంతృప్తికరమైన పనితీరు, ప్రాజెక్టు అవసరాలకు లోబడి, గరిష్ఠంగా మూడేళ్ల వరకు పొడిగించబడుతుందని స్పష్టీకరించారు. ఎంపికైన అభ్యర్థికి, తొలి ఏడాది నెలకు 30 వేల రూపాయల ఫెలోషిప్ తో పాటు ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) లభిస్తుందన్నారు. సిలికా-చిటోసాన్ ఆధారిత నానో క్యారియర్ల అభివృద్ధి, లక్షణాల నిర్ధారణ, శిలీంధ్రనాశక ఫార్ములేషన్ అధ్యయనాలు, శిలీంధ్రనాశక సామర్థ్య మదింపు, వ్యాధికారక సంబంధిత పరిశోధనలు, వ్యాధి నియంత్రణ వ్యూహాల గ్రీన్ హౌస్ మూల్యాంకనంలో ప్రాజెక్టు అసోసియేట్ చురుకుగా పాల్గొనాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇటీవలి బయోటా, వారి పరిశోధనా ఆసక్తులు, సంబంధిత అనుభవాన్ని వివరిస్తూ ఒక సంక్షిప్త లేఖతో పాటు విద్యా సర్టిఫికెట్ల నకళ్లను డాక్టర్ స్వరూప రాణి ఈమెయిల్ ఎస్ టీఐఆర్ యూపా ఏగీతం.ఎడ్యు కు ఈనెల 22వే తేదీలోగా పంపాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ ద్వారా తెలియజేసి, ఆన్ లైన్ ఇంటర్వ్యూకు పిలుస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన పరిశోధకురాలిని సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా కొత్తపల్లి వెంకటయ్య



**మీడియా టూడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 16** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం యందు కార్యనిర్వహణ ాధికారిగా కొత్తపల్లి వెంకటయ్య గ్రేడ్ --× పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పాలకుర్తి సూపరిండెంట్ గా పనిచేస్తూ ప్రమోషన్ పొంది ఇక్కడకు బదిలి పై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం పనిచేస్తున్న సల్వాది మోహన్ బాబుని అదనపు బాధ్యతల నుండి తొలగిం చడమైనది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహ ణాధికారి మాట్లా డుతూ భక్తులకు, ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయంలో జరిగే పూజా కైంకర్యములు ఎల్లవేళల జరిగేటట్టు దేవస్థానం మరింత అభివృద్ధి చెందేటట్లు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్య నిర్వహణ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్తపెల్లి వెంకటయ్య కు సదరు దేవస్థాన అర్చక సిబ్బంది స్వాగతం పలికి అర్చకులచే వేద ఆశీర్వచనం స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగినది.

# పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతం పెంచాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**

**- కుంగిపోయిన కల్వర్టుకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆదేశం.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 16(మీడియా టుడే):**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆళ్ళపల్లి మండలంలో పర్యటించిన ఆయన ఆళ్ళపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రీ-ప్రైమరీ విభాగం, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న బోధన, విద్యా కార్యక్రమాలపై ఆరా తీశారు.విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న భోజనం, పాలు, బాలామృతం తదితర పోషకాహార పదార్థాలను పరిశీలించారు. కేంద్రంలో కేవలం ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండటాన్ని గమనించి హాజరు పెంపునకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పెద్ద వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, గొత్తికోయ గిరిజన ప్రాంతానికి చెందిన బడిఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల సంఖ్య తక్కువగా ఉండగా అధిక నిల్వలు ఉండటాన్ని గమనించి, అవసరానికి మించిన సరుకులను సమీప కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనానికి పెయింటింగ్ వేయించి పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో భాగంగా ఆళ్ళపల్లి -- పెద్ద వెంకటాపురం ప్రధాన రహదారిపై కుంగిపోయిన కల్వర్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్, వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా అత్యవసర మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆళ్ళపల్లి తహసీల్దార్ ఉషారాణి, ఎంఈఓ శాంతారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి సహకార సొసైటీకి యూరియా నిల్వల కేటాయింపులు

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా బుకింగ్ యాప్ ద్వారా పారదర్శకంగా పంపిణీ**

**రైతు వేదికల ద్వారా కూడా యూరియా పంపిణీకి ఏర్పాట్లు**

**ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**




**నిజామాబాదు జూన్16 (మీడియా టుడే ప్రతినిధి):**

జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించబడ్డాయని అన్నారు. అన్ని సొసైటీలకు ఎరువులను చేరవేస్తూ, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా పంపిణీ జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నందున ఎక్కడ కూడా ఎరువుల కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు యూరియా బస్తాలను కేటాయిస్తున్నామని వివరించారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో లక్షా 39 వేల మంది రైతులకు బుకింగ్ యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా 3.78 లక్షల బస్తాల యూరియా ఎరువు పంపిణీ జరిగిందని వెల్లడించారు. ఒక్కో ఎకరానికి రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నామని అన్నారు. 3 ఎకరాల వరకు విస్తీర్ణం కలిగిన రైతులకు రెండు విడతలలో యూరియా కేటాయించబడుతోందని, ఐదు ఎకరాల వరకు 40:30:30 నిష్పత్తిలో మూడు విడతల్లో, ఐదు ఎకరాలు పైబడి విస్తీర్ణం కలిగిన వారికి 40:20:20:20 నిష్పత్తిలో నాలుగు విడతలలో యూరియా విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఆన్లైన్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న 24 గంటల లోపు సంబంధిత సొసైటీ లేదా డీలర్ షాప్ నుండి యూరియా కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. యూరియా ఎరువుల విషయమై రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, జిల్లాలో ఇప్పటికే ఇంకనూ 28వేల మెట్రిక్ టన్నుల స్టాక్ ఉందని కలెక్టర్ భరోసా కల్పించారు. కాగా, ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ రాయితీలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ కీలకం కానుందని సూచించారు.

# పూడూరు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**అర్హులైన వారికి పారదర్శకంగా రుణాల అందజేతకు చర్యలు : ఎంపీడీవో పాండు**



**వికారాబాద్ మీడియా టుడే, జూన్ 16:-**

పూడూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అందజేయనున్న రుణాల మంజూరు ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడూరు మండల ఎంపీడీవో పాండు పాల్గొని రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులు సమర్పించిన సర్టిఫికెట్లు, వ్యక్తిగత వివరాలు, అర్హత పత్రాలు మరియు ఇతర సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పాండు మాట్లాడుతూ, పూడూరు మండలంలోని అర్హులైన ఎస్సీ వర్గాల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడి వివరాలను నిశితంగా పరిశీలించి, అర్హతలను నిర్ధారించిన అనంతరం తదుపరి ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. పూడూరు మండలంలోని యువత, మహిళలు మరియు స్వయం ఉపాధి పొందాలనుకునే వారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందజేయనున్న రుణాల వల్ల చిన్న వ్యాపారాలు, వృత్తి ఆధారిత ఉపాధి కార్యక్రమాలు, ఇతర ఆదాయ వనరులు ఏర్పడి లబ్ధిదారుల కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో కొనసాగగా, లబ్ధిదారులకు అవసరమైన సూచనలు మరియు వివరాలను అధికారులు అందజేశారు. పూడూరు మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**-రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజ కొనుగోలు**

**ఆదిలాలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్16**

రైతుల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారము మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు .ఈ సందర్భంగా ఆదిలాబాద్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజ కొనుగోలు చెసామన్నారు.తెలిపారు.రైతు బిడ్డగా రైతులు ఎదుర్కొనే సమస్యలు తనకు బాగా తెలుసని పేర్కొన్న ఆయన, గతంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ సీజన్‌లో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 7,680 మంది రైతుల నుంచి 2,23,675 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి సుమారు 83 కోట్ల రూపాయల చెల్లింపులు రెండు రోజుల అనంతరం రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు.శనగల కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు.త్వరలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి రైతుల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సహకరిస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి ,జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, ట్రాన్స్పోర్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు , కి నా తరుపున, రైతుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కొనుగోళ్ళ విషయంలో తన వెన్నంటి వున్నా మార్కెడ్ డిఎం మహేష్, జిల్లా మార్కెట్ అధికారి గజానంద్,మార్కెట్ కమిటీ అధికారులకు, మార్కెట్ కమిటీ సభ్యులకు, సొసైటీ చైర్మన్ లకు సీఈఓ లకు, హమాలీలను సమకూర్చిన ముఖద్దంలు హైమద్, మనోజ్ లకు, ట్రాన్స్పోర్ట్ మరియు , లారీ యజమానులకు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జొన్నల కొనుగోళ్ళ విషయంలో నాకు సహకరించిన రైతులు రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు తాటి అశోక్, మూదెల పోశెట్టి, నాయకులు రేండ్ల రాజన్న, మోసిన్, అట్ల గోవర్ధన్ రెడ్డి, అలీం, శుభాష్ తదితరులు పాల్గొన్నారు. స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సహకరిస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి ,జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, ట్రాన్స్పోర్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు , కి నా తరుపున, రైతుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కొనుగోళ్ళ విషయంలో తన వెన్నంటి వున్నా మార్కెడ్ డిఎం మహేష్, జిల్లా మార్కెట్ అధికారి గజానంద్,మార్కెట్ కమిటీ అధికారులకు, మార్కెట్ కమిటీ సభ్యులకు, సొసైటీ చైర్మన్ లకుసీఈఓ లకు, హమాలీలను సమకూర్చిన ముఖద్దంలు హైమద్, మనోజ్ లకు, ట్రాన్స్పోర్ట్ మరియు , లారీ యజమానులకు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జొన్నల కొనుగోళ్ళ విషయంలో నాకు సహకరించిన రైతులు రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు తాటి అశోక్, మూదెల పోశెట్టి, నాయకులు రేండ్ల రాజన్న,మోసిన్, అట్ల గోవర్ధన్ రెడ్డి, అలీం, శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 16 :**

అమీన్ చెరు , పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో అమీన్ పూర్ , పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సర్కిళ్ల పరిధిలోని 9 డివిజన్ల లో చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా నూతన కాలనీలలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున.. పారిశుధ్య సిబ్బంది నిరంతరం అందుబా టులో ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించడంతోపాటు ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బొల్లారం స్టేడియం, పాటి వివేకానంద స్టేడియంల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని.. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. రెండు సర్కిళ్ల కు సంబంధించిన 250 కోట్ల నిధులు తిరిగి డివిజన్లలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు కేటాయించాలని ఇప్పటికే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ లు ఫైజాన్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల మోడీ పాలన దేశ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చింది

**-సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం డి జాంగీర్**




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 16**

:కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జాంగీర్ విమర్శించారు.ఆయన మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు కాకపోగా, నిరుద్యోగం మరింత పెరిగిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని పేర్కొన్నారు.వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరిస్తోందని ఆరోపించారు.మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధానాలను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య హక్కులు,రాజ్యాంగ విలువలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష శక్తులు,ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ ఎం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు ఎండి పాషా రాగీరు కిష్టయ్య పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ముత్యాలు మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య ఆదిమూలం నందీశ్వర్ పొట్ట శ్రీనివాస్ అంతటి అశోక్ జక్కిడి దేవేందర్ రెడ్డి చెరుకు లక్ష్మమ్మ కొంతం సుశీల బొడ్డు అంజిరెడ్డి తూర్పునూరు మల్లేశం మోగదాల రాములు చప్పిడి శ్రీనివాస్ రెడ్డి చికూరి ఈదయ్య బొమ్మకంటి కృష్ణ యాట బాలరాజు కొంతం శ్రీనివాస్ రెడ్డి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేరిక అలివేలు ఎండి రేష్మ ఎండి ఆసియా నేరేడు మహేష్ త్రిగుళ్ల శ్రీను నిలుగొండ నరేష్ చీమకొండ శ్రీరాములు యాట ముత్యాలు జంగం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లోఎయిర్‌పోర్ట్ భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తాం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా- ఎంపీ ,ఎమ్మెల్యే ఉన్నతస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్16**

అదిలాలాబాద్ జిల్లా కేంద్రం లో ఎయిర్‌ఫోర్స్ నిర్మాణం కోసం డిఫెన్స్‌కు 1,500 ఎకరాలు.. రన్‌వే విస్తరణకు మరో 80 ఎకరాల భూసేకరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో చేపడతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, బెంగళూరుకు చెందిన ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు, రాష్ట్ర సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డితో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన, మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, రన్‌వే విస్తరణతో పాటు సాంకేతిక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చర్యలను వేగవంతం చేశామన్నారు. ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని, అదనంగా డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎయిర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) కోసం 1,500 ఎకరాలు, సివిల్ ఏవియేషన్ రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను కేటాయించేందుకు ప్రాథమిక ఆమోదం లభించిందని వివరించారు.జియో కోఆర్డినేట్ల ఆధారంగా భూసేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేసిన కలెక్టర్, సీఎంఓ కార్యాలయం, ప్రజాప్రతినిధుల సూచనల మేరకు త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి రక్షణ శాఖ, ఎయిర్‌పోర్ట్ అథారిటీకి భూములను అప్పగిస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సివిల్ ఏవియేషన్‌తో పాటు డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావడం ప్రజలకు ఒక చారిత్రాత్మక అవకాశమని పేర్కొన్నారు.ఎంపీ గోడం నగేష్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన లొకేషన్ల పరిశీలన విజయవంతంగా పూర్తయిందని ఎంపీ గోడం నగేష్ తెలిపారు. గత మార్చిలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డిలతో ఈ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించామని, మే 15న కేంద్ర ఉన్నతస్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించిందని గుర్తుచేశారు. రక్షణ శాఖ కోరిన 1,500 ఎకరాల భూమి సేకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లా అధికారులతో కలిసి మ్యాప్‌ల ఆధారంగా మైక్రో లెవెల్ సమీక్ష నిర్వహించామని, ప్రాజెక్టు వేగవంతానికి నేటి సమావేశం కీలక ముందడుగు అని పేర్కొన్నారు.దశాబ్దాల కల నెరవేరబోతోంది ఎమ్మెల్యే పాయల శంకర్ ,జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై నేటి సమావేశంతో స్పష్టత వచ్చిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 1,840 ఎకరాలు అవసరమవుతాయని, ఇందులో 1,500 ఎకరాలను రక్షణ శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. ఇప్పటికే 360 ఎకరాలు రక్షణ శాఖ పరిధిలో ఉండగా, రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను సేకరించాల్సి ఉందన్నారు.గతంలో జారీ చేసిన 700 ఎకరాల జీవో ప్రకారం పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 800 ఎకరాల అనుమతుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని చెప్పారు. తదుపరి విధానపరమైన నిర్ణయాల కోసం త్వరలో ఎంపీ నేతృత్వంలో ఢిల్లీలో ఉమ్మడి సమావేశం జరగనుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్‌లతో చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ఆదిలాబాద్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందని, జిల్లా అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుకోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశం, క్షేత్రస్థాయి పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్. రాజేశ్వర్, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు జేపీ సబర్వాల్, ఎస్.జి. హెగ్డే, ఎస్.కె. రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, తహశీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం, జూన్ 17, 2026

# ప్రభుత్వపాఠశాలల్లోనేనాణ్యమైన విద్య. అందుతుంది



**నేలకొండపల్లి జూన్ 15 (మీడియా టుడే ప్రతినిధి)**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యలభిస్తుందని అజయ్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ తేజవత్ శివాజీ చెప్పారు. నెలకొండపల్లి మండల పరిధిలోని బూసి గుట్ట తండ( అజయ్ తండ )మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం విద్యార్థులకు సామూహిక విద్యాభ్యాసం చేయించారు. అనంతరం ఉచిత బుక్స్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలోనే అర్హత కలిగినఉపాధ్యాయులు ఉంటారని అందుకేనాణ్యమైన విద్యలభిస్తుందని శివాజీపేర్కొన్నారు ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వారంతా గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనని ఆయన గుర్తు చేశారు.విద్యార్థుల తల్లిదండ్రులుతమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలుకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించడంఎంతో ఉత్తమమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటారని. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ మోజులో పడి అధిక ఫీజులు కట్టి ప్రవేట్పాఠశాలలోచదివించవద్దని ఆయన చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు. అజయ్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భూక్య సక్కుబాయి. అజయ్ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తేజావత్ నరేష్. సి ఆర్ పి.మీరా వాలంటరీ సల్మా. గ్రామపంచాయతీ సిబ్బంది గోపి నాగేశ్వరరావు. సి సి హెచ్ మాలోతు సుగుణ.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ - -బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి**

**-నాణ్యమైన బోధనతో విద్యార్థులు డ్రాపౌట్స్ లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**-సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూబడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య



సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్16( మీడియా టుడే** :జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూ డబ్ల్యూజే-ఐజేయు) పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ లు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనియన్ నిరంతరం పోరాడుతుందని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా యూనియన్ తరపున చూస్తామన్నారు. జర్నలిస్టుల హక్కుల రక్షణకు టీయూడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు.జిల్లాలోని జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. యూనియన్ బలోపేతంతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడప సతీష్, టీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి దేవునూరి రమేష్ , ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి శ్రీధర్, టీయూడబ్ల్యూజే ప్రతినిధులు, జర్నలిస్టులు మేకల శ్రీనివాస్, సురేష్ చారి, భాస్కర్ చారి, రాధాకృష్ణ చారి, నితీష్ కుమార్, జానకిరామ్, సోన్నాయిల రాజ్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, కిషోర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పన్‌పల్లి గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

## పట్టించుకోని అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 మీడియా టుడే :**



వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని సర్పన్‌పల్లి గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు ఎలాంటి భయం లేకుండా బహిరంగంగానే మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నప్పటికీ, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.అక్రమ మద్యం అమ్మకాల కారణంగా యువత మద్యానికి బానిసలవుతున్నారని, గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. పాఠశాలలు, నివాస ప్రాంతాల సమీపంలో కూడా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్థులు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శిస్తున్నారు. వెంటనే ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.“సర్పన్‌పల్లి గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ వెంటనే స్పందించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలి” అని గ్రామస్థులు కోరుతున్నారు.

# యూరియాకోసంఇకమొబైల్‌లోనే బుకింగ్

## నేలకొండపల్లిమండలవ్యవసాయ శాఖ అధికారి రాధ

**నేలకొండపల్లిజూన్16(మీడియా టుడే):**



రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్బుధవారం ప్రారంభించనున్నట్లు నేలకొండపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి రాధా తెలిపారు.ఈ యాప్ ద్వారా రైతులుతమ మొబైల్ ఫోన్‌లోనే యూరియా అవసరాన్ని నమోదు చేసి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని ఆమే తెలిపారు. బుకింగ్ అనంతరం జారీ అయ్యే బుకింగ్ ఐడీ ఆధారంగా సమీప ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియానుపొందవచ్చున్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించడంతో పాటు రైతులకు సకాలంలో యూరియా అందించడమే ఈ యాప్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లాలోని రైతులందరూఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాధకోరారు.

# ఉపాధి పనులకు వెళ్తూ అస్వస్థతకు గురై మహిళ మృతి

**మీడియా టుడే చిన్నంబావి, జూన్ 16:**



చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో విషాద ఘటనచోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి బత్తుల శంకరమ్మ (64) ఉపాధి పనులకు వెళ్తుండగా మార్గమధ్యలో అస్వస్థతకు గురై మృతి చెందారు.తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం గ్రామ శివారులోని కాల్వ పూడికతీత పనులకు ఉదయం 7.30 గంటల సమయంలో వెళ్తుండగా శంకరమ్మ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే స్పందించిన తోటి కూలీలు ఆమెను కొల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికితరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్నఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, ఏపీవో ధనుంజయ రాజు, పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ ఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధి కూలీల నుంచి వివరాలు సేకరించి, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లోవైజ్ఞానిక పెంపు మనందరి బాధ్యత

**నేలకొండపల్లి జూన్ 16 మీడియా టుడే**



బడిపిల్లల్లో వైజ్ఞానిక భావం పెంచే అత్యంత విలువైన చదువుకే అమావాస్య అని మంగళవారం అని పిల్లల్లో మీ మూఢత్వ పైత్యాన్ని రుద్దుతున్న తల్లిదండ్రులకు నమస్కారాలు.ఈ దరిద్రమైన ఘనకార్యంలో చదువుకున్న తల్లిదండ్రులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు ఉండటం ఇంకా దరిద్రం.పిల్లలకు విజ్ఞానాన్ని నేర్పాల్సిన చేతులే మూఢనమ్మకాలను వారసత్వంగా అందిస్తుంటే, సమాజంఎలా మారుతుంది అమావాస్య,మంగళవారం పేరుతో భయాలను నాటడం కాదు; ప్రశ్నించే మనస్తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడమే నిజమైన విద్య.”ఆలోచించండి మార్పును ఆహ్వానించండి.

# యూరియా కోసం ఇక మొబైల్‌లోనే బుకింగ్

## - నేడు ఫెర్టిలైజర్ యాప్ ప్రారంభించనున్న కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 16(మీడియా టుడే):**

రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ప్రారంభించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్‌లోనే యూరియా అవసరాన్ని నమోదు చేసి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. బుకింగ్ అనంతరం జారీ అయ్యే బుకింగ్ ఐడీ ఆధారంగా సమీప ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియాను పొందవచ్చున్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించడంతో పాటు రైతులకు సకాలంలో యూరియా అందించడమే ఈ యాప్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు కోరారు.

వెలగొండలో అంగన్ వాడీ టీచర్ల నిరసన

# ప్రీ-ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలకు అనుసంధానం చేయాలని డిమాండ్

**చిన్నంబావి మీడియా టుడే జూన్ 16**



చిన్నంబావి మండలంలోని వెలగొండ గ్రామంలో అంగన్ వాడీ టీచర్లు ప్రీ-ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని తమ సమస్యలను వివరిస్తూ గాంధీ తాతకు వినతి పత్రాన్నిసమర్పించారు.అంగన్ వాడీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు చిన్నారుల ప్రాథమిక విద్యకు మరింత ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని వారు కోరారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోనే ప్రీ-ప్రైమరీ విద్యను అమలు చేస్తే చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల ప్రెసిడెంట్ బి. గోవిందమ్మ, కోశాధికారి సుజాత, సభ్యురాళ్లు ఖాజా భాను, సుధారాణి, అనురాధ, కే. గోవిందమ్మతో పాటు పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు

**డీలర్లు అక్రమాలకు పాల్పడితే చట్టరీత చర్యలు**

**జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించిన కలెక్టర్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లాలో ఎరువులు, విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ దీపక్ తెలిపారు.మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధనలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల పట్టిక, నిలువల రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు. డీలర్లు అక్రమాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా తీసుకోవడం జారుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులు అధిక శాతంలో పాఠశాలకు హాజరయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అదేవిధంగా పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వినయ్ కుమార్ లు ఉన్నారు.

# బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన పాఠ్య పుస్తకాల పంపిణీ మరియు అక్షరాభ్యాసం

**చిలుకూరు :-జూన్ 16 (మీడియా టుడే )**

చిలుకూరు మండలం రామపురం గ్రామంలో ఎం పి పి ఎస్ పాఠశాలలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వడం జరిగింది అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలో ముద్దు అని ఈ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఉన్న హెడ్మాస్టర్ మరియు ఇతర ఉపాధ్యాయులు రామాపురం గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలకి మీ పిల్లల్ని చేర్పించండి ఎటువంటి ఫీజు లేకుండా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత విద్యను ఉచిత అందిస్తాము అని తెలియపరిచారు ఇట్టి కార్యక్రమంలో కొత్తగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో రామపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కిరణ్, సాదే నాగేశ్వరావు,స్కూల్ హెడ్మాస్టర్ వసంత మరియు ఇతర ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్ జ్యోతి ఆయాలు తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ - ఎమ్మెల్యేల మధ్య రాయికల్ లో రగిలిన “రగడ”

**పల్లె దావఖానా ప్రారంభోత్సవంలో పంచాయితీ -నా దగ్గర రాజకీయాలు చేయొద్దు... ఎంపీ అరవింద్..**

**ఫ్లెక్సీల పై పెట్టిన ఖర్చు గ్రామం పై పెట్టండి...ఎంపీ అరవింద్ - ప్రజాస్వామ్యంలో అభిమానుల నినాదాలు సహజమే...ఎమ్మెల్యే సంజయ్**

**పదవి ఉంటే ఎంత ...!పోతే ఎంత.. - ప్రజా సేవే నా అంతిమ లక్ష్యం..**

**సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్..**





**జగిత్యాల మీడియా టుడే- జూన్ 16**

జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావఖానా ప్రారంభోత్సవం వేళ ఎంపీ అరవింద్, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ల అభిమానుల నినాదాలతో రసబసాగా మారింది.. ఈ కార్యక్రమానికి ఇ రుపార్టీల కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.. పార్టీ కార్యకర్తలు నినాదాలు చేయడంతో ఎంపీ అరవింద్ నాతో రాజకీయాలు చేయకండి.. మీరు చేయలేరు కూడా.. ఆ ఫ్లెక్సీ ల పై పెట్టిన ఖర్చు పి హెచ్ సి సెంటర్ కి పెడితే ఊరన్న బాగుపడుద్ది.. ఇకపై ఫ్లెక్సీల పై ఖర్చు పెట్టకండి.. వాటిని గ్రామాల అభివృద్ధికి కేటాయించండి ప్రజల అవసరాల కోసం ఆవి ఉపయోగపడతాయి.. కాంగ్రెస్ పార్టీలో నాకు తెలియని నాయకులు లేరు..? అసలు ప్రస్తుతం కాంగ్రెస్ లో బ్రీడ్ ఎవరు..? హైబ్రిడ్ ఎవరు అంటూ వ్యాఖ్యానించారు.. నినాదాలు ఆపేయండి.. ప్రస్తుతం జగిత్యాల నియోజకవర్గం విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటుంది.. ఏ పార్టీ కార్యకర్తలు ఏ పార్టీకి సంబంధించిన నాయకునికి జై కొడుతున్నారో అర్థం కావడం లేదు అంటూ సెటర్లు వేశారు..

**మామిడి దళారులు 10 ఎకరాల స్థలం కబ్జా చేశారు..**

జగిత్యాల పట్టణంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీకి అమృత్ వన్ కింద 38. 45 కోట్ల రూపాయలు, రాయికల్ మున్సిపాలిటీకి అమృత్ 2 కింద 15 కోట్లను రూపాయల నిధులు మంజూరు అయ్యాయి.. షో ద కాంట్రాక్టర్స్ పండ్లు దక్కించుకుంది ఇది రేవంత్ రెడ్డి సన్నిహితుని కంపెనీ.. ఆయన దివ్య మహాదేవ్ అనే కంపెనీకి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారు.. అతను పనులు పూర్తి చేయడం లేదు.. గతంలో ఈ విషయంపై నా వ్యక్తిగత సహాయకుడు ఏఈ ని అడిగితే 60% పనులు పూర్తయ్యాయి అన్నారు.. ఇప్పుడు నేను ఏ ఈ కి ఫోన్ చేస్తే బదిలీపై మెట్పల్లి వెళ్లాను అంటున్నారు.. అసలు నియోజకవర్గంలో ఏం జరుగుతుంది..? కలెక్టర్ విధులు ఎలా నిర్వర్తిస్తున్నారు.. దీనిపై దిశ సమావేశంలో కలెక్టర్ సమాధానం చెప్పాలి.. జగిత్యాల పట్టణంలో కూడా అమృత్ వన్ కింద పనులు మొదలు కాలేదు.. నిధులు ఏమయ్యాయి.. ఎమ్మెల్యే తన స్వార్థం కోసం పార్టీ మారడే కానీ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు..?కేంద్రీయ విద్యాలయ ఏర్పాట్లు ఎంత గొడవ జరిగిందో అంతకన్నా ఎక్కువ జరుగుతుంది.. 10 ఎకరాలకు ఒక్క సెంటు భూమి తక్కువ ఇచ్చిన తీసుకునేది లేదు.. సొంత ఇంటి నుండి ఎవరు ఇవ్వడం లేదు కదా..? మామిడి మార్కెట్ దళారులు 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారు.. అందులో కోట్ల రూపాయలు చేతులు మారాయి.. ఇందులో ఎమ్మెల్యే హస్తముంది.. అందుకే చెల్లగల్లో కేంద్రీయ విద్యాల ఏర్పాటుకు స్థలం ఇవ్వడం లేదు..

**సమయం వచ్చినప్పుడు కచ్చితంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా... ఎమ్మెల్యే సంజయ్**

అరవింద్ మాట్లాడిన తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కార్యకర్తలు మరియు అభిమానులు నాయకులకు మద్దతు తెలపడం సహజమైన విషయమేనని.. నా గురించి నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ తెలుసు.. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా శ్రేయస్సు నా అంతిమ లక్ష్యం.. రాజకీయాల్లోకి రాక ముందు నుండి నాకు ప్రతి గ్రామంతో అనుబంధం ఉంది.. ప్రత్యేకమైన గుర్తింపు ఉంది..పదవి ఉంటే ఎంత..? పోతే ఎంత.. పదవి లేని రోజుల్లో కూడా పేద ప్రజలకు సేవ చేసిన వ్యక్తిని.. పూర్వం నుండి మాది రాజకీయ కుటుంబం.. ప్రజల మధ్య తిరిగాను.. ప్రజల కోసమే పనిచేస్తున్నాను..వారే పక్క కాంగ్రెస్ అంటున్నారు కదా ప్రస్తుతం విషయం కోర్టు పరిధిలో ఉంది.. సమయం వచ్చినప్పుడు కచ్చితంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు..

# బడి బస్సులు భద్రమేనా..?

**నిబంధనలను తుంగలో తొక్కుతున్న యాజమాన్యాలు**

**ఫిట్‌నెస్‌కు దూరంగా స్కూల్ బస్సులు.. చిన్నారుల ప్రాణాలతో చెలగాటం**



**నారాయణఖేడ్, జూన్ 16:** విద్యార్థుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన ప్రైవేట్ విద్యాసంస్థలు రవాణా విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడుపుతున్నప్పటికీ సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల రవాణాకు వినియోగించే బస్సులపై విద్యాసంస్థ పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా ఉండాలని నిబంధనలు చెబుతున్నప్పటికీ, చాలా బస్సుల్లో ఈ వివరాలు కనిపించడం లేదు. డ్రైవర్ల ఆరోగ్య పరీక్షలు, వారి అర్హతల ధృవీకరణ, బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలు వంటి అంశాలు కాగితాలకే పరిమితమయ్యాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఇటీవల న్యాల్కల్ మండలంలో ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు ప్రమాదానికి గురైన ఘటన విద్యార్థుల భద్రతపై మరోసారి ఆందోళన రేకెత్తించింది. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు, యాజమాన్యాలు కొద్దిరోజులు హడావుడి చేయడం తప్ప శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.సీట్లకు మించి విద్యార్థులుకొన్ని విద్యాసంస్థల బస్సుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు ఇరుకుగా కూర్చుని ప్రయాణించాల్సి వస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. బస్సుల్లో సరైన వెంటిలేషన్, అత్యవసర నిష్క్రమణ ద్వారాలు, భద్రతా పరికరాలు లేకపోవడం ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందంటున్నారు.ఫస్ట్ ఎయిడ్, ఫైర్ సేఫ్టీకి తిలోదకాలుపాఠశాల బస్సుల్లో తప్పనిసరిగా ఉండాల్సిన ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వంటి భద్రతా పరికరాలు చాలా చోట్ల అందుబాటులో లేవని తెలుస్తోంది. విద్యార్థులు కూర్చునే కిటికీలకు గ్రిల్స్ లేకపోవడం, మెట్లు దెబ్బతినడం, సీట్లు శిథిలావస్థకు చేరుకోవడం వంటి లోపాలు కనిపిస్తున్నాయి.కాలం చెల్లిన బస్సులకే పైపై మెరుగులునియోజకవర్గంలో విద్యార్థుల రవాణాకు ఉపయోగిస్తున్న బస్సుల్లో అధిక భాగం పాతవేనని సమాచారం. ఇతర రాష్ట్రాల నుంచి సెకండ్‌హ్యాండ్‌లో కొనుగోలు చేసిన వాహనాలకు పైపై మరమ్మతులు చేసి వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా 15 ఏళ్లు దాటిన వాహనాలను కూడా ఫిట్‌నెస్ పేరుతో రోడ్లపైకి తీసుకొస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.తనిఖీలు ఉన్నా చర్యలు ఎక్కడ?విజిలెన్స్, రవాణా శాఖల తనిఖీల్లో పలు లోపాలు బయటపడుతున్నప్పటికీ, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకున్న సందర్భాలు అరుదుగా కనిపిస్తున్నాయని తల్లిదండ్రులు అంటున్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలు విద్యార్థుల భద్రత విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలి

**పర్యాటక అభివృద్ధికి అధికారులు సమయంతో పని చేయాలి - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 మీడియా టుడే:** జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు.మంగళవారం అనంతగిరి పర్యావరణ పర్యాటక కేంద్ర ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనులను పరిశీలించారు. జిల్లాలోని అనంతగిరి ప్రాంతంతో పాటు సర్పన్ పల్లి, కోట్ పల్లి ప్రాజెక్ట్ పర్యాటక అభివృద్ధికి పరిశీలించాలని ఆయన తెలిపారు.జిల్లాలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను గుర్తించి పర్యాటక అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలలో అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ లను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, టూరిజం, అటవీ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఇతర శాఖలతో సమన్వయ సమావేశం

**అదనపు డి.సి.పి (అడ్మిన్ ) వెల్లడి**




**నిజామాబాదు జూన్16 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ జిల్లాలో మహిళలు , చిన్నారుల రక్షణ , సంక్షేమం , బాధితులకు సత్వర సహాయం అందించేందుకు నేడు నిజామాబాదు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొదటి సారి భరోసా సెంటర్ , న్యాయ శాఖ , చైల్డ్ వెల్ఫేర్ , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కో - ఆర్డినేషన్ కార్యక్రమం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు.నిజామాబాద్ జిల్లాలో మహిళలు, చిన్నారుల రక్షణ, సంక్షేమం , బాధితులకు సత్వర సహాయం , ఈ సమావేశంలో మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు , బాధితులకు అందించాల్సిన న్యాయ సహాయం , వైద్య సేవలు , కౌన్సెలింగ్ , పునరావాస చర్యలు , కేసుల విచారణలో అనుసరించాల్సిన విధివిధానాలు , శాఖల మధ్య సమాచార మార్పిడి వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. బాధితులకు ఒకే వేదికపై అన్ని సేవలు అందేలా భరోసా సెంటర్ ద్వారా చేపడుతున్న చర్యలను సమీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్ మాట్లాడుతూ , మహిళలు , చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాధితులు మానసికంగా , శారీరకంగా , సామాజికంగా కోలుకునేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. ప్రతి కేసును సున్నితంగా పరిశీలిస్తూ బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే చైల్డ్ వెల్ఫేర్ , న్యాయశాఖ , వైద్యశాఖ అధికారులు తమ తమ శాఖల పరిధిలో అందిస్తున్న సేవలు , ఎదురవుతున్న సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై వివరించారు. బాధితులకు నాణ్యమైన సేవలు అందించడంలో సమన్వయం కీలకమని అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సమన్వయ సమావే శాలను క్రమం తప్పకుండా నిర్వహిం చాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో ఏసిపి ప్రకాష్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సిసిఆర్బి సిఐ శ్రీ పాండేరావు , ఎస్సై వర ప్రసాద్ రెడ్డి , ఫోక్సొ కోర్టు ఇన్చార్జ్ పి పి జి నరసింహారెడ్డి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ శోభారాణి , జిల్లా ప్రొఫెషనల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్ , చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ జోత్స్న , డాక్టర్ వెంకటేష్ సర్వే లైన్ ఇన్చార్జి ( డి.ఎం అండ్ హెచ్.ఓ ) , డి.సి.పి.ఓ శ్రీ చైతన్య , భరోసా సెంటర్ ఇన్చార్జి మహిళా ఎస్సై పుష్పావతి , భరోసా సెంటర్ రోజా , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## “రూబిక్స్ క్యూబ్ కంపిటేషన్ పోటీలు

**ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల ప్రీతమ్**

**పోతన హిమజ టీచర్ గిన్నిస్ బుక్ ఆఫ్ ద వరల్డ్ రికార్డ్స్.**

**ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీనివాస్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు**




**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 16**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లోని డివైన్ హోమ్స్ క్లబ్ లో సుమారు 70 మంది విద్యార్థులతో కలిసి రూబిక్స్ క్యూబ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిరియాల ప్రీతీమ్ మాట్లాడుతూ రూబిక్స్ క్యూబ్ లాంటి పోటీలో విద్యార్థులు సమయస్ఫూర్తి సమస్య పరిష్కారా నైపుణ్యం సహనం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చదువుతోపాటు ఇలాంటి మేధావులు కార్యక్రమం లో చురుకుగా పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఎంతో చురుకుగా పోటీలో పాల్గొనడం జరిగింది, చూస్తూ ఉండగా సెకండ్లలో క్యూబిక్ గేమ్ ని గెలుపొందడం ఎంతో మందికి ఆశ్చర్యం పరిచింది. ఇంత చిన్న వయసులోనే పిల్లలకి రూబిక్స్ క్యూబ్ గేమ్ నేర్పించడంలో హిమజ ఎంతో శ్రద్ధ పెట్టి నేరిపించిందో పిల్లని చూస్తేనే తెలుస్తుంది వాళ్ళ ఆడే ఆట తీరుని. ఇలాగే పెద్దల సపోర్ట్ ఉంటే తను ఇంకో ఎన్నో విజయాలు మన దేశానికి తీసుకొస్తాదని వాళ్ళ తల్లిదండ్రులు తోటి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో మిరియాల ప్రీతం ప్రత్యేకంగా అభినందించారు, పోటీలో అనంతరం విజేతలకు మిరియాల ప్రీతమ్ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

## రాజీవ్ యువ వికాస పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ లో లబ్దిదారులకి ధ్రువీకరణ పత్రాలు పరిశీలన మరియు ఇంటర్వ్యూ



**చిలుకూరు :- జూన్ 16(మీడియా టుడే )**

చిలుకూరు మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ లో ఎంపీడీవో అధికారిగా ఉన్నటువంటి ముక్కపాటి నరసింహారావు పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 -26 వార్షిక ప్రణాళికలో భాగంగా నిరుద్యోగ ఎస్సీ యువత కోసం చేపట్టినటువంటి స్వయం ఉపాధిలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయడం జరిగింది ఈవి టు వీలర్ బైక్ యొక్క యూనిట్ ఒక లక్ష రూపాయలకు గాను 90 వేల సబ్సిడీ కల్పించడం జరిగింది . ఇవి త్రీ వీలర్ ఆటో గాను మూడు యూనిట్లకు మూడు లక్షల రూపాయలకు రెండు లక్షల పదివేల రూపాయలు సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుంది సోలార్ యూనిట్ పంపు కంట్రోల్ గాను మూడు యూనిట్ల నుండి 7 యూనిట్ల వరకు సబ్సిడీ సదుపాయంతో కల్పించడం జరుగుతుంది వీటి ద్వారా నిరుద్యోగ యువతకు కొంతవరకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా చిలుకూరు మండలంలో అప్లికేషన్ చేసినటువంటి నిరుద్యోగులు 147 మందికి 12 యూనిట్లు మంజూరు చేయడం జరిగింది ఈరోజు అప్లికేషన్ చేసుకున్న అభ్యర్థులందరినీ చిలుకూరు ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ధ్రువపత్రాలు పరిశీలించి ఇటువంటి రాజకీయ రికమాండెషన్ కు, లోన్లు ఇప్పిస్తామని చెప్పే కమిషన్ దారులకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా ఎంపిక పూర్తి చేస్తామని తెలియపరిచారు ఈ ఎంపిక ప్రక్రియకు ఎస్బిఐ బేతల్ శాఖ అధికారి మరియు చిలుకూరు మండలం గ్రామీణ వికాస్ బ్యాంక్ అధికారులు కూడా హాజరై ఎంపిక ప్రక్రియకు విచ్చేసినటువంటి అభ్యర్థులందరి వ్యవసాయ రుణాల వారి పంట పాస్ పుస్తకాలు మరియు మోటార్ వెహికల్ సంబంధించిన వారి డ్రైవింగ్ లైసెన్స్ ని పరిశీలించడం జరిగింది

## ఈనెల 21న నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 16 :**




కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఈనెల 21న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టీఏ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే నీట్ పరీక్షను భద్రత నడుమ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విద్య, వైద్య, ఆర్టీసీ, పోలీస్, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5:15 గంటల వరకు ఉంటుందని..ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి పరీక్షకు 15 నిమిషాలు ఎక్కువ సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు పాస్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆభరణాలు, షూలు ధరించి రావద్దని,నిబంధనలు విధిగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిర్వహణ, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను, పరీక్ష కేంద్రం వద్ద మందులతో శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు రెండు రోజుల ముందే అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు బృందంగా ఏర్పడి పరీక్ష నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ పంకజ్ సింగ్, డీఈఓ ప్రశాంత్, అశోక్ రెడ్డి, ఏసీపీ సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేగాం గ్రామం ప్రభుత్వం పాఠశాలలో పెరుగుతున్న ప్రవేశాలు




**భైంసా జూన్ 16 మీడియా టుడే జిల్లా ప్రతినిది**

దేగాం గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రవేశాలు పెరుగుతున్నాయి మంగళవారం వాలేగాం గ్రామానికి చెందిన విద్యార్థులు 6 తరగతిలో ప్రవేశం తీసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. రాజేందర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అన్ని మౌలిక వసతులు ఉంటాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చేర్పించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపిస్తున్నారాని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని కోరారు. నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుందని సూచించారు. బడిబాట కార్యక్రమం చేయడంలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.విద్యార్థులు తమ భవిష్యత్ బంగారంలా ఉండాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.

మీడియా టుడే

బుధవారం, జూన్ 17, 2026

# ములుగు డివిజన్‌లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనం ప్రారంభం



**ములుగు జిల్లా జూన్16(మీడియా టుడే)**

విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో మంజూరైన ఇసుజు డి-మ్యాక్స్ ఎస్-క్యాబ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్‌టీ) వాహనాన్ని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. భిక్షపతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలు, బ్రేక్‌డౌన్ పరిస్థితులు, నిర్వహణ పనులు, దెబ్బతిన్న డీటీఆర్‌ల తరలింపు, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అత్యవసర సేవలను మరింత వేగంగా అందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు. ములుగు డివిజన్ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ వాహనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, వినియోగదారుల సంతృప్తిని పెంపొందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. నాగేశ్వరరావు డివిజనల్ ఇంజనీర్, ఎన్. వేణుగోపాల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, మహేందర్ ఏఈ కమర్షియల్, కృష్ణారావు ఏఈ టెక్నికల్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు

# అక్షరాభ్యాసంతో విద్యా ప్రస్థానానికి శ్రీకారం

### సంప్రదాయబద్ధంగా చిన్నారులకు తొలి అక్షరాలు దిద్దించిన

### సర్పంచ్ ఉప సర్పంచ్ ఉపాధ్యాయులు



**చిన్నంబావి : మీడియా టుడే న్యూస్ జూన్ 16**

పాఠశాలలు పునఃప్రారంభమైన రెండో రోజున చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో నూతనంగా ప్రవేశించిన చిన్నారులకు మంగళవారం ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలకలు, పుస్తకాలు అందజేసి “ఓం”, “అ”, “ఆ” వంటి తొలి అక్షరాలను దిద్దించారు. పాఠశాల హెచ్‌ఎం అలివేలు మాట్లాడుతూ, అక్షరాభ్యాసం విద్యా జీవితానికి తొలి మెట్టు అని, చిన్నారులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపిస్తూ వారి విద్యాభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు చిన్నారులను ఆశీర్వదించగా, పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం కావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని, పాఠశాల హెచ్‌ఎం రవణమ్మ, ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగతనం కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

**మిర్యాలగూడ, జూన్ 16 (మీడియా టుడే):**



మిర్యాలగూడ పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టూటౌన్ సీఐ జె.సోమనర్సయ్య వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం పోలీసుల తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లై ఓవర్ సమీపంలో అనుమానస్పదంగా వెళ్తున్న ఏపీ24జి5587 నెంబర్ గల మోటార్ సైకిల్ ను ఆపి డాక్యుమెంట్స్ చూపించమని అడగగా వారు ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో వారిని విచారించగా నిందితులు మద్యం సేవించడం, గుట్కా వినియోగించడం, పేకాట ఆడటం వంటి చెడు వ్యసనాల కోసం డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మిర్యాలగూడ లోని వివిధ ప్రాంతాలలో పార్కింగ్ చేసి ఉన్న మోటార్ సైకిల్ ను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని అన్నారు. దర్యాప్తులో నిందితులు 9 మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. చోరీ చేసిన వాహనములను దామరచర్లలోని పాత ఇనుము వ్యాపారం నిర్వహిస్తున్న కంచరకుంట్ల సుమలత వద్ద విక్రయించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా అర్జాలబావి కి చెందిన కొంగరి నవీన్, సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన సోమిరెడ్డి సైదిరెడ్డి, నల్లగొండ జిల్లా దామరచర్ల గ్రామానికి చెందిన కంచరకుంట్ల సుమలత లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి చోరీ చేసిన వాహనాల విక్రయం ద్వారా వచ్చిన 138000 రూపాయలను, 38000 రూపాయల విలువ గల రెండు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో ఈ కేసును చేదించిన సిఐ లు నాగభూషణం రావు, జె సోమనర్సయ్య ల ఆధ్వర్యంలో ఏఎస్ఐ షేక్ గఫర్, హెచ్సిఆర్ స్వర్ణ నాయక్, పిసి లు పి బాలకృష్ణ, కే కళ్యాణ్, ఎల్ సూర్య, బి మణిదీప్, సయ్యద్ సమీద్, ఎండి అక్బర్ పాషా, ఎం రామకృష్ణ, ఎస్ రాజశేఖర్, జి లక్ష్మయ్య లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

# ఐక్యత తో పని చేయాలి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి:

### -మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 16 :**



హరీష్ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో ఫోరమ్ సమిష్టిగా పని చేయాలిగ్రామాల అభివృద్ధి లో నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందినారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం ను అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. నూతనంగా ఎన్నికైన నారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ను సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా వాళ్లను శాలువా తో సన్మానించి అభినందించారు. ఉప సర్పంచ్ ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని ఇదే స్ఫూర్తి తో ఐక్యత తో కలసికట్టుగా గ్రామాల అభివృద్ధి లో పాటు పడాలని, సిద్దిపేట నియోజకవర్గం ఎన్నో అవార్డు లు సాధించి దేశం లోనే ఆదర్శం గా నిలిచిందని అందులో నారాయణ రావు పేట మండలం లో ఎన్నో ఆదర్శ గ్రామాలు గా తీర్చిదిద్దుకున్నామని చెప్పారు. అభివృద్ధి పై అడుగులు వేస్తు ప్రజల తో మైమైకమై అభివృద్ధి కి పాటు పడాలని, ఆదర్శ గ్రామాలుగా తీరదిద్దాలన్నారు నిత్యం వినూత్న కార్యక్రమాల చేపట్టే విధంగా ఫోరం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షుడు నవీన్ ఫోరం సభ్యుడు, మాజీ ఎంపీపీ బాల మల్లు, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కొనయ్య గారి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతమైనా అక్షరాస్యతలో ములుగు ముందంజ

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ.- అమ్మకు అక్షరమాలతో మహిళల్లో విద్యా చైతన్యం.

### సేవా కార్యక్రమాలతో సమాజంలో వెలుగులు నింపాలి.

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు కలెక్టరేట్ జూన్16(మీడియా టుడే)**

వెనుకబడిన, అటవీ ప్రాంత జిల్లాగా పేరుగాంచిన ములుగు జిల్లా విద్యా రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహకారంతో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి హాజరై విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లా నిరక్షరాస్యత అధికంగా ఉన్న వెనుకబడిన జిల్లా అయినప్పటికీ జిల్లా అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితంగా ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 99.30 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మొదటి స్థానం, ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందని, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహకారంతో 50 సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కరోనా కాలం నుంచి ఇప్పటి వరకు మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు సైకిళ్లు తదితర సేవా కార్యక్రమాలతో సమాజానికి అండగా నిలుస్తున్న రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మారుమూల గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో నివసించే విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో సేవా, సహాయ కార్యక్రమాలు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం రాష్ట్రంలో మహిళా అక్షరాస్యతకు కొత్త దిశానిర్దేశం చేస్తోందన్నారు. చదువురాని 12 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులను గుర్తించామని, మొదటి విడతగా 6 లక్షల మందికి లిటరసీ పరీక్షలు నిర్వహించగా 83.33 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. ఇప్పుడు మరో 6 లక్షల మందిని పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని, భవిష్యత్తులో వారందరినీ పదో తరగతి పరీక్షలకు కూడా సిద్ధం చేసే కార్యాచరణ చేపడుతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యత లేకుండా ప్రతి మహిళను అక్షరాస్యత వైపు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కష్టపడి చదవాలని, విద్యను కేవలం బట్టీ పట్టే విధంగా కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా అర్థం చేసుకుని నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం సంతోషకరమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తే విద్యాభ్యాసంపై మరింత దృష్టి పెట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లాలో విద్యా అభివృద్ధికి సహకరించే సంస్థలు మరింత ముందుకు రావాలని కోరుతూ, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి ముందుకొచ్చిన రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, డీఐఈఓ వీరేంద్ర కుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధులు చంద్రమౌళి, గణేష్, ఇతర సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో గిరిజనేతర రైతుల భూపోరాటం

### శాంతియుత బంద్ మరియు ధర్నా విజయవంతం

**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం జూన్16( మీడియా టుడే)**




ఏటూరునాగారం స్థానిక గిరిజనేతర రైతుల భూములను అక్రమంగా ఆక్రమించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఏటూరునాగారంలో గిరిజనేతరుల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్, నిరసన ప్రదర్శనలు ప్రశాంతంగా, అత్యంత విజయవంతంగా ముగిశాయి. తరతరాలుగా తాము సాగుచేసుకుంటున్న భూములను కాపాడుకునేందుకు రైతులు, స్థానికులు ఏకతాటిపైకి వచ్చి తమ నిరసన గళాన్ని వినిపించారు. రైతన్నల భూములపై అక్రమ చొరబాట్లుపురాతన కాలం నుండి ఇక్కడే నివసిస్తూ, సొంత భూములను నమ్ముకుని జీవిస్తున్న స్థానిక గిరిజనేతర రైతుల పొలాల్లోకి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కొందరు వ్యక్తులు అక్రమంగా చొరబడ్డారు. అక్కడ గుడిసెలు వేస్తూ గొడవలు సృష్టించడంపై స్థానిక రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండే సమాజంలో బయటి వ్యక్తులు వచ్చి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడింది .ఉప్పెనలా కదిలిన రైతాంగం భారీ ర్యాలీ మా భూమి మా హక్కు గిరిజనేతరుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో వందలాది మంది రైతులు, గిరిజనేతర నేతలు రోడ్లపైకి వచ్చారు. భారీ బ్యానర్లతో ఏటూరునాగారం వీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తమ పొలాల్లో అక్రమంగా నిర్మించిన గుడిసెలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రధాన కూడలిలో శాంతియుతంగా ధర్నాకు దిగారు. రైతుల నిరసన తీవ్రతను గమనించిన అధికారులు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఐదు మండలాలకు చెందిన భారీ పోలీస్ బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలి: నేతల డిమాండ్ఈ సందర్భంగా గిరిజనేతరులు స్థానిక రైతు నాయకులు మాట్లాడుతూ.. మేము తరతరాలుగా ఈ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. బయటి ప్రాంతాల వారు వచ్చి మా సొంత భూములను అక్రమంగా ఆక్రమించుకోవడం అన్యాయం. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఆ అక్రమ గుడిసెలను తొలగించి స్థానిక రైతులకు పూర్తి న్యాయం చేయాలి అని తేల్చి చెప్పారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జేఏసీ కమిటీ నాయకులు, పెద్ద సంఖ్యలో గిరిజనేతర రైతులు, ప్రజలు పాల్గొని రైతులకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

# పాస్ బుక్ తో సంబంధం లేకుండారైతులకుఎరువులు విత్తనాలుఇవ్వాలి

### కేంద్ర ప్రభుత్వంతీసుకొచ్చిన వ్యవసాయనల్లచట్టాలను పూర్తిగావెనక్కి తీసుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడుగుడవర్తినాగేశ్వరరావు

### మండలవ్యవసాయఅధికారికి సమస్యలపై వినతి



**నేలకొండపల్లి జూన్16 మీడియా టుడే ప్రతినిధి**

మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎం రాధాకు తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్న పంటను విక్రయించి నెలలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమైన నేటికీ రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ కాకపోవడంతో వందలాది మంది రైతులుఅవస్థలుపడుతున్నారన్నారు. ప్రస్తుత వానకాలం వ్యవసాయ సీజన్లో పాసు పుస్తకాలతో సంబంధం లేకుండా రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని, నకిలీ విత్తన విక్రయాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. గత యాసంగి సీజన్లో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని, వ్యవసాయ పంటల సాగు నిమిత్తం యూరియా పంపిణీ నిమిత్తం ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ పద్ధతిని తక్షణమే రద్దుచేసి నేరుగా రైతులకు అందించాలని కోరారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేసే పంట విత్తనాలను రైతులకు ఉచితంగా అందించాలని,సాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా పంట కాలువల మరమ్మతులు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయం నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు,మారుతి కొండలరావు,ఎడ్ల తిరుపతిరావు,ఎరదేశి నర్సింహారావు,భూక్య కృష్ణ, మందడపు మురళీకృష్ణ, ఎలమద్ది లెనిన్,సామల మల్లికార్జునరావు. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలే

### -కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : నీడియా టుడే , జూన్ 16 :**

మన ప్రధాని మోడీ 12 ఏళ్ల పాలన నేపథ్యంలో మానకొండూరులో ఆర్ఎంపీ, పీఎంపీలతో కేంద్ర మంత్రి ‘చాయ్ పే చర్చ’తమపై దాడులను అరికట్టాలని కేంద్ర మంత్రికి ఆర్ఎంపీల వినతి. సంఘ భవనానికి ఆర్థిక సాయం అందించాలని విజఋప్తితెలంగాణ మెడికల్ కౌన్సిల్ మాపై దాడులు చేస్తున్నారు మమ్ముల్ని ఇబ్బందులు పెడుతున్నారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు లేని గ్రామీణ సమాజాన్ని ఊహించుకోలేమని చెప్పారు. అలాంటి వారిపై దాడులు చేయడం సరికాదని, ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కోరారు. గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్థంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రధాని నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. మానకొండూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆర్ఎంపీ, పీఎంపీలతో “చాయ్ పే చర్చ” కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ 12 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సమాజంలో అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ సిద్దాంతమని, తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మహనీయుడు మోదీ అని కొనియాడారు. మోదీ పాలనా విజయాలను వివరించడంతోపాటు ప్రజలకు మరింత మేలు చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవసరమైన సలహాలు సూచనలు తీసుకునేందుకు “చాయ్ పే చర్చ” వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ఫీల్డులో తమకు ఎదురవుతున్న సమస్యలను ఏకరవు పెట్టారు. కొంత మంది కావాలని తమపై అకారణంగా దాడులు చేస్తున్నారని వాపోయారు. తమపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. మానకొండూరు నియోజకవర్గంలో ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల అసోసియేషన్ సంఘ భవనం లేదని, నూతన భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని విజఋప్తి చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ. ఆర్ఎంపీలపై దాడులను ఖండించారు. ఆర్ఎంపీ, పీఎంపీలతో సమాజానికి మంచి జరుగుతోందే తప్ప నష్టం జరగడం లేదు. తక్కువ ఖర్చుతో కుటుంబ సభ్యుల్లా మెలుగుతూ వైద్య సేవ అందిస్తున్నది ఆర్ఎంపీలే. ఆర్ఎంపీలు లేని సమాజాన్ని ప్రజలు ఊహించుకోలేరు. అలాంటి వారిపై దాడులు చేయడం సమర్థనీయం కాదు. ఆర్ఎంపీలు 10 రోజులు తమ సేవలను నిలిపివేస్తే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోవడం ఖాయం. గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నది ఆర్ఎంపీలే. అని చెప్పారు. మోదీ పనితీరు గురించి మాట్లాడుతూ. మోదీ విజన్ ఉన్న నేత. 10 ఏళ్ల ముందు ఈ దేశం ఎలా ఉంటుందో ఆలోచించి అందుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడతారు. డిజిటల్ విప్లవం అందులో భాగమే. 10 ఏళ్ల ముందు జన్ ధన్ ఖాతాలను ఓపెన్ చేసి డిజిటల్ లావా దేవీలను ప్రారంభిస్తే అందరూ హేళన చేశారు. ఇయాళ ఏమైంది? రోడ్డుపై చాయ్ అమ్ముకునే వ్యాపారాలు కూడా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లావా దేవీలు జరుపుతున్నారు. ఒక్క రూపాయి అవినీతికి తావు లేకుండా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదును దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుడి ఖాతాలోనే పడుతోంది. అని చెప్పారు.

# ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు ఇద్దరు విద్యార్థుల చేరిక

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 16**



కొప్పునూర్ గ్రామానికి చెందిన ఏ. కురుమయ్య వనపర్తిలోని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన ఇద్దరు పిల్లలు మేఘనాథ్ (3వ తరగతి), సాన్విత (1వ తరగతి)లను ఈరోజు కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు , ఉపాధ్యాయుడు జి. మధు విద్యార్థులను అభినందించి, ప్రభుత్వ పాఠశాలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ, మరింత మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

**ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, జూన్ 16**






జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా మంగళవారం రోజున ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు,రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ..... ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.అధికారులు,సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం దగ్గర ఉండాలని, పట్టణాల్లో,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఎస్పీ వెంట రూరల్ సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా ఏర్పాట్లు చేయాలి

## యండి.అంజద్, సామాజిక కార్యకర్త

**మిర్యాలగూడ, జూన్ 16 (మీడియా టుడే):**



వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యండి.అంజద్ కోరారు. ఈ సందర్భంగా అంజద్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఆసుపత్రులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని అన్నారు. అవసరమైన మందులు, వైద్య సిబ్బంది, వ్యాధి నిర్ధారణ కిట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలు, పట్టణాల్లో దోమల నివారణ చర్యలను ముమ్మరం చేయాలని, పారిశుధ్య కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మలక్పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యంత అరుదైన హైరిస్క్ బీటింగ్ హార్ట్ బైపాస్ శస్త్ర చికిత్స విజయవంతం

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**




మంగళవారం రోజు శివం కన్వెన్షన్ హాల్ లో ప్రెస్ మీట్ సందర్భంగా డాక్టర్ ఎస్ వెంగల్రెడ్డి కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ మరియు వాస్కులర్ సర్జన్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్పేట్ అరుదైన శస్త్రచికిత్స గురించి వివరించారు. ఈ నేపథ్యంలో మహబూబ్నగర్ జిల్లా ముండారి తాండకు చెందిన 53 ఏళ్ల మూడవత్ రాజు నాయక్ అనే రోగికి మలక్పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స అందించారు. తీవ్రమైన ఛాతి నొప్పి చెమటలు పట్టడం తల తిరగడం వంటి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన ఈ రోగికి పరీక్షలు నిర్వహించగా కర్మరి ఆర్టరీ డిసీస్, అక్యూట్ కరోనరి సింద్రం, యాంటీ రియల్ వాల్ మయో కార్డియాల్ ఇన్ఫార్క్షన్, తీవ్రమైన లెఫ్ట్ వెంట్రుక్యులర్ సిస్టోలిక్స్ డిస్ ఫంక్షన్, ట్రిపుల్ వేసెల్ డిసీస్, మధుమేయం, రక్తపోటు ఉన్నట్లు గుర్తించారు. రోగి పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో అత్యవసర బైపాస్ శస్త్ర చికిత్స చేశారు. ఇది అత్యంత అరుదైన హాట్ బైపాస్ సర్జరీ అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ బృంద సభ్యులకు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళా

## జిల్లా ఉపాధి కల్పనా అధికారి జి. ప్రశాంతి

**గద్వాల జిల్లా మీడియాటుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 16)**



జోగులాంబ గద్వాల జాబ్ మేళా ఈ నెల 18వ తేదీన ఐడీఓసీ లోని జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి జి ప్రశాంతి తెలిపారు.జాబ్ మేళాలో పాల్గొనదలచిన అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, విద్యార్హతగా ఎస్.ఎస్.సి, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ జాబ్ మేళా ద్వారా పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ ఐజ ం గద్వాల, అర్సెటి గద్వాల, పిఎంకెకే గద్వాల, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలలో 250 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు ఎంప్లాయిమెంట్ కార్డు నమోదు చేసుకోని అభ్యర్థులు జాబ్ మేళా ప్రాంగణంలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# యూరియా ఆన్‌లైన్ బుకింగ్‌పై రైతులకు అవగాహన

## - రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**మణుగూరు, జూన్ 16(మీడియా టుడే):** మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలులో ఉన్న యూరియా ఆన్‌లైన్ బుకింగ్ విధానంపై రైతుల అభిప్రాయాలు, అనుభవాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇకపై రైతులు ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకున్నప్పుడే ఎరువుల సరఫరా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. యూరియా బుకింగ్ ప్రక్రియపై అవగాహన లేని రైతులు సమీపంలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800-123-7157 కు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వ్యవసాయ శాఖ అధికారులు తగిన సహకారం అందించాలని మంత్రి ఆదేశించారు. రైతులు సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ రంగంలో ఆధునిక విధానాలను అనుసరించాలని, ప్రభుత్వ సేవలను సులభంగా పొందేందుకు డిజిటల్ వ్యవస్థలను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ లక్ష్మణరావు, సొసైటీ సీఈఓ సునీల్, రైతులు కొండ్రు మల్లేష్, కొప్పుల వాసు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## - పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జూన్ 16(మీడియా టుడే ):** జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ, భూసేకరణ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్, సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసుబొంత ప్రాజెక్టు, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పెండింగ్ అనుమతులు, సమస్యలపై పురోగతిని సమీక్షించారు. మండలాల వారీగా భూసేకరణ పురోగతి, భూ సర్వే పనులు, వివిధ ప్యాకేజీలకు సంబంధించిన పెండింగ్ అంశాలు, కోర్టు కేసులు, అనుమతుల స్థితిగతులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. భూ సర్వే పనులను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు సర్వేయర్ల నియామకానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కోర్టు కేసులు, అనుమతుల అంశాలను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టుల అమలుకు అవసరమైన భూమి సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు కీలకమని, లక్ష్యాలను సాధించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్, డీఆర్ఓ పద్మావతి, ఆర్డీవో మధు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఇరిగేషన్, భూ సర్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో సంక్షేమం,అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ దిశగా చారిత్రాత్మక ప్రగతి

## -డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎంపీ

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 16:**


యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ,బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా బూర నర్సయ్య గౌడ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశం సాధించిన అభివృద్ధి, సంక్షేమం,ఆర్థిక పురోగతి,మౌలిక సదుపాయాల విస్తరణ మరియు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠ పెరిగిన విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తర్వాత ఎన్నో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలకు మోదీ ప్రభుత్వం పరిష్కారం చూపిందన్నారు. సబ్కా సాథ్,సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ అనే సిద్ధాంతంతో సమాజంలోని ప్రతి వర్గాన్ని అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేస్తూ దేశాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని పేర్కొన్నారు.పేదల సంక్షేమం కోసం అమలు చేసిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కోట్లాది కుటుంబాలకు పక్కా గృహాలు అందించబడగా, ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా మహిళలకు పొగరహిత వంటగదులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది మంది బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చారని,ఆర్థిక సమ్మిళితానికి ఇది ఒక విప్లవాత్మక అడుగుగా నిలిచిందన్నారు.డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ డి బి టి ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చేరుతున్నాయని చెప్పారు.ఆరోగ్య రంగంలో ఆయుష్మాన్ భారత్--ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన ద్వారా పేద కుటుంబాలకు భారీ ఆరోగ్య భద్రత కల్పించబడిందని, దేశవ్యాప్తంగా వేలాది ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఉచిత టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి కోట్లాది మంది ప్రాణాలను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొంటూ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని, పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా పంట నష్టాలకు బీమా రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు.సోయిల్ హెల్త్ కార్డులు,సూక్ష్మ నీటిపారుదల పథకాలు,వ్యవసాయ మౌలిక వసతుల నిధి, ఈ-నామ్ ఈ ఎన్ ఏ మ్ వంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరిస్తున్నారని చెప్పారు.మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని,బేటీ బచావో-బేటీ పడావో, మాతృ వందన యోజన,సుకన్య సమృద్ధి యోజన,స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక,విద్యా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు.పార్లమెంట్ మరియు శాసన సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే నారీ శక్తి వందన్ చట్టం మహిళా సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. యువత కోసం స్టార్ట్ అప్ ఇండియా,స్టాండ్ అప్ ఇండియా, ముద్రా యోజన,స్కిల్ ఇండియా,డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు అమలు చేసి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంచారని తెలిపారు భారత్ నేడు ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఎదగడం యువత సామర్థ్యానికి, ప్రభుత్వ ప్రోత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల రంగంలో గత 12 సంవత్సరాలు స్వర్ణయుగంగా నిలిచాయని ఆయన అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం, ఎక్స్‌ప్రెస్ హైవేల అభివృద్ధి,రైల్వే ఆధునీకరణ,వందే భారత్ రైళ్లు,సరుకు రవాణా కారిడార్లు, మెట్రో రైలు ప్రాజెక్టులు ,కొత్త విమానాశ్రయాల నిర్మాణం, పోర్టుల విస్తరణ,లాజిస్టిక్స్ రంగ సంస్కరణలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకంగా మారాయని తెలిపారు.




జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంతో భారీ కార్యక్రమాలు చేపట్టారని,స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య విప్లవం తీసుకువచ్చారని చెప్పారు.కోట్లాది మరుగుదొడ్ల నిర్మించడం ద్వారా ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు.డిజిటల్ విప్లవం గురించి ప్రస్తావిస్తూ,యూపీఐ, భీమ్,ఆధార్ ఆధారిత సేవలు,డిజిటల్ చెల్లింపుల వ్యవస్థల ద్వారా భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రావడంతో పాలనలో పారదర్శకత,వేగం పెరిగిందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పి ఎల్ ఐ పథకాల ద్వారా మొబైల్ తయారీ, ఎలక్ట్రానిక్.. ,రక్షణ ఉత్పత్తులు, ఆటోమొబైల్, సెమీకండక్టర్ రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షించామని పేర్కొన్నారు. ఒకప్పుడు మొబైల్ ఫోన్ల దిగుమతులపై ఆధారపడిన భారత్ నేడు ప్రపంచంలోనే ప్రధాన మొబైల్ తయారీ కేంద్రంగా ఎదిగిందని తెలిపారు. జాతీయ భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడలేదని, సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు సాయుధ దళాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించిందన్నారు. రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇచ్చి భారత్‌ను ఆయుధాల తయారీలో స్వయం సమృద్ధి వైపు నడిపిస్తున్నట్లు చెప్పారు.అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠ గణనీయంగా పెరిగిందని పేర్కొంటూ, జీ-20 సదస్సు విజయవంత నిర్వహణ, ప్రపంచ దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు, విదేశాంగ విధానంలో సాధించిన విజయాలు,ప్రపంచ సంక్షోభాల సమయంలో భారత్ పోషించిన నిర్మాణాత్మక పాత్ర కారణంగా దేశ గౌరవం మరింత పెరిగిందన్నారు.నేడు ప్రపంచ దేశాలు భారత్ వైపు ఆశతో చూస్తున్నాయని తెలిపారు.భారత్ ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడమే కాకుండా త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా వేగంగా పయనిస్తోందని పేర్కొన్నారు.వికసిత్ భారత్ -2047' లక్ష్యంతో అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ అభివృద్ధి యజ్ఞంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరు శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేష్, కర్నాటి ధనంజయ్, రచ్చా శ్రీను, చందా మహేందర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, ఇతర నాయకులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలు ఎందుకు


**రాయికల్-మీడియా టుడే-జూన్ 16:**



రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రోటోకాల్ పాటించకుండా అవమానించడం సరికాదని...అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలు ఎందుకని మాజీ ఎంపిపి లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తర్వాత ఎంపీ మాట్లాడాలి కానీ ముందే మాట్లాడి వెళ్ళిపోవటం అవమానించడం అవుతుందని...మీరు సెంట్రల్ నుండి 20లక్షలు ఇచ్చామని అన్నారు, రాష్ట్రం నుండి సెంట్రల్ కి 100 రూపాయలు ఇస్తే తిరిగి సెంట్రల్ నుండి రాష్ట్రానికి ఇచ్చేది 40 రుపాయలే మరి మిగతా 60 రూపాయలు ఎటు పోతున్నాయని ప్రశ్నించారు. ఎమ్మెల్యే జగిత్యాల నియోజకవర్గంలో మంజూరు చేయించిన పల్లె దవాఖానాలు 24, అందులో ఒక రాయికల్ మండలంలోనే 5 పల్లె దవాఖానాలు ఉన్నాయని అన్నారు. రాయికల్ మండలంలో ఎంపీగా మీరు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# దేగాం గ్రామంలో మంచి నీళ్ళు కొరత లేదు సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి

**భైంసా జూన్ 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**




దేగాం గ్రామ ప్రజలకు మంచి నీళ్ళు తాగడానికి పుష్పలంగా నీళ్ళు ఉన్నాయని గ్రామ పంచాయతీ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి అన్నారు.గ్రామంలో ప్రతి ఇంటికి ప్రతి రోజు మంచి నీళ్ళు సరఫరా అవుతున్నాయని ఎటువంటు మంచి నీళ్ళు సమస్య లేదని గ్రామ ప్రజలు కడుపునిండా మంచి నీళ్ళు తాగుతున్నారని సర్పంచ్ అన్నారు.గ్రామంలో కొందరు మంచి నీళ్ళు కొరత ఉందని జర్నలిస్ట్ వాళ్ళకు చెపుతున్నారాని అది అబద్ధం అని అన్నారు. నీళు ్ళ వస్తున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడాలని వారు సూచించారు.నేను చేస్తున్న మంచి పనులను గ్రామ ప్రజలే కళ్లకు కట్టినట్టు చూపిస్తారని ప్రజలే సమాధానం చెప్పుతారని వారు అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి లక్ష ఆర్థిక సహాయం అందించిన ఎంపీ అరవింద్



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 16 : ఆర్మూర్ పట్టణంలోని పిప్రి గ్రామంలో హిందువులంతా ఏకం కాకపోతే పిప్రి మరో బెంగాల్ అవుతుందని ఎంపీ అర్వింద్ అన్నారు. అప్పు ఇచ్చి అడిగినందుకు పిప్రిలో ఓ వ్యక్తి ఇంటికి నిప్పు పెట్టగా విషయం తెలుసుకున్న ఎంపీ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ఎంపీ తన వంతుగా రూ.లక్ష ఆర్థికసాయం చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పదివేల హిందూ కుటుంబాలు ఉన్న పిప్రిలో ఐక్యంగా లేకపోతే ఇలాగని వ్యాఖ్యానించారు. ఓ వర్గం వ్యక్తి ఏకంగా ఇంట్లోకి దూరి అందరిపై పెట్రోల్ చల్లి నిప్పు పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రూ.25 లక్షల నష్టం జరిగితే రూ.13 లక్షలు ఎలా ఇప్పిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులంతా ఐక్యంగా లేకపోతే పిప్రి మరో బెంగాల్ అవుతుందని ఆయన హెచ్చరించారు. ఎంపీ తో పాటు పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్లు పెంచాలి - డీఈవో కి వినతిపత్రం

**బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ**

**గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 16) జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని కేవీజీబీ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కళాశాలలో సీట్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈఓ కు వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.జిల్లాలోని అన్ని కేజీబీవీ లలో 6వ తరగతి నుంచి 10 తరగతి వరకు అదేవిధంగా ఇంటర్మీడియట్ సీట్లను పెంచాలనీ డి ఈ ఓ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు జిల్లాలో బాలికల అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉన్నది మరియు ఈ ప్రాంతం ఆర్థికంగా కూడా వెనుకబడి ఉన్నది కాబట్టి ఇప్పుడిప్పుడే వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బాలికలు జిల్లాలో చదువుకోవడానికి ముందుకు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క బాలికకు కేజీబీవీలలో సీటు ఇవ్వాలి అని కోరారు తక్షణమే సీట్లు పెంచే విధంగా చర్యలు తీసుకొని బాలికలకు న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో రంగస్వామి, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ బిఎల్ఎలకు ప్రత్యేక శిక్షణ

**ప్రతి అర్హత కలిగిన ఓటు పరిరక్షణే లక్ష్యం : కాట శ్రీనివాస్ గౌడ్**



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 16 : పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరులోని ఎస్‌వీఆర్ గార్డెన్స్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్ ) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్ల ( బిఎల్ఏ ) కోసం అవగాహన, శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కోఆర్డినేటర్ శ్రీ ప్రీతమ్, అసెంబ్లీ కోఆర్డినేటర్ శ్రీ దయాకర్, డీసీసీ అధ్యక్షురాలు మరియు టీజీఐఐసీ చైర్పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీ నీలం మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ ప్రీతమ్, శ్రీ దయాకర్‌లు పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన బిఎల్ఏ లకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, విధివిధానాలు, బాధ్యతలపై సమగ్ర శిక్షణ అందించారు. సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరుగా నమోదు కావడంతో పాటు, వారి వివరాలు సక్రమంగా నమోదై ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని బిఎల్ఎలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఓ లు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

రాయికల్-మీడియా టుడే-జూన్ 16: రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ లో ఖాళీగా ఉన్న ఒక పిజిటి పిజిక్స్, ఒక పిజిటి జూలోజీ ఉపాధ్యాయుల పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య సూచించారు. అంగ్ల మాధ్యమంలో గంటల ప్రాతిపదికన బోధించుటకు సంబంధిత సబ్జెక్ట్ లలో ఎంఎస్సి బిఈడి చేసిన వారు అర్హులని... దరఖాస్తులను ఈ నెల 19లోపు మోడల్ స్కూల్లో సమర్పించాలని సూచించారు.

## పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో "ఊరికి వెళదాం" కార్యక్రమం

**36వ ఎమ్మార్పీ అవతరణ దినోత్సవం**

**పండుగ వాతావరణ జరుపుకోవాలి : దుబ్బ రామకృష్ణ**



మీడియా టుడే వలిగొండ జూన్ : 16 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పద్మశ్రీ వార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో "ఊరికి వెళదాం" కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ జులై 07 న 32 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ను పండుగ వాతావరణం లో జరుపుకోవాలని 30 సంవత్సరాల పోరాటంలో సాధించిన వర్గీకరణ ఫలితాలను మాదిగ, మాదిగ ఉప కులాలు అంది పుచ్చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని విద్య, ఉద్యోగం, అన్ని రంగాలలో మాదిగ జాతి అభివృద్ధి చెందాలని, భవిష్యత్తు పోరాటాలలో నూతన యువతరం భాగస్వామ్యం అవ్వాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మాదిగ, మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్రం మాదిగ, మండల ఇంచార్జ్ నల్ల స్వామి మాదిగ, మాజీ అధ్యక్షులు కందుల అంజయ్య మాదిగ, గోపరాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కూరు శ్రీరాములు, మంచాల మహేష్ మాదిగ, పల్లెర్ల కిరణ్ కుమార్, పోలేపాక గణేష్, తదితరులు పాల్గొన్నారు .

# బాధిత మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు

**అడిషనల్ డీసీపీ రామానుజం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** చిన్నారులపై హింసను అరికట్టడానికి, బాధిత మహిళలకు సమగ్ర సేవలను అందించడానికి 'భరోసా' కేంద్రాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ, అండగా నిలుస్తున్నాయని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు.హింస, లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, చిన్నారులకు భరోసా కేంద్రాల ద్వారా అందించే సహాయాన్ని, పునరావాస సేవలను బలోపేతం చేయడం కోసం వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులకు పలు మార్గదర్శకాలు అడిషనల్ డీసీపీ సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.సమాజంలో దగా పడ్డ మహిళలకు అండగా నిలవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాల ద్వారా పోలీస్, వైద్య, న్యాయ,మానసిక కౌన్సెలింగ్ సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడంతో వేధింపులకు గురైన బాధితులకు మరల ఇబ్బందులు వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యమన్నారు.లైంగిక వేధింపులు, గృహ హింస గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పునరావాస సేవలను అందించడంలో భరోసా కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.బాధితులకు చేయూతనిచ్చే ఈ సేవల సమర్థవంతమైన నిర్వహణకు గాను పోలీసు,రెవిన్యూ, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ శాఖల తదితర అధికారులందరూ ఒకే ప్రాంగణంలో ఉండి బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తారన్నారు. పోలీస్ స్టేషన్, కోర్టుల వాతావరణానికి దూరంగా, బాధితులకు ఎలాంటి భయం లేకుండా సురక్షితమైన, గోప్యమైన వాతావరణంలో సాయం అందేలా చూస్తారన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు నిపుణులైన సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని నింపుతారన్నారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుండి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు న్యాయ నిపుణులు ద్వారా బాధితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించి న్యాయం జరిగేలా చూస్తారన్నారు. బాధితుల కోసం స్వల్పకాలిక ఆశ్రయం, చదువుకునే సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి శిక్షణ ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా తోడ్పాటును అందిస్తారన్నారు.సమావేశంలో ఐసీపీఎస్ అధికారులు,, చైల్డ్ లైన్ ప్రతినిధులు,సిడబ్ల్యు సి ఢ జేజేబు సభ్యులు, సభ్యులు, డిఎ్స ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సెర్ప్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కౌన్సిలర్లు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోంది

**బీఎల్ఏలు అప్రమత్తంగా పనిచేయాలి - సంగారెడ్డిలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూన్16.** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. సంగారెడ్డిలో ఆదివారం నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహా, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియలో మాత్రం ఓట్లు తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. చీఫ్ ఎలక్షన్ కమిషన్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది ఓట్లు తొలగించారని అన్నారు.బీఎల్ఏలు అప్రమత్తంగా పని చేసి ప్రతి ఓటును కాపాడాలని సూచించారు. ఈ నెల 23న అందోల్‌లో మీనాక్షి నటరాజన్‌తో మరో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. బీజేపీ మత రాజకీయాలతో ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తోందని విమర్శించారు. దేవుళ్ల పేరుతో ఓట్లు అడగడం కాంగ్రెస్ సంస్కృతి కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల భర్తీ సరిగా జరగలేదని ఆరోపిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 80 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు .కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు స్పందిస్తూ తెలంగాణకు కేంద్రం విభజన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీజేపీ, బీఆర్ఎస్ ఓర్వలేకపోతున్నాయని అన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను నిరోధించాలి

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలి- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు.**

**ఎస్ఐఆర్ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి.- కస్తూర్బా పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 16) జోగులాంబ గద్వాల జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించాలని, ఇసుకను బుక్ చేసుకునే వినియోగదారులకు నిబంధనల ప్రకారం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజోలి మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా సమీపంలోని తుమ్మిళ్ల ఇసుక ర్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక ర్యాంపు వద్ద నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. మైనింగ్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అక్కడి రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ రాజోలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి రంజిత్ కుమార్, కిష్టమ్మ అనే ఉద్యోగులు చాలా రోజులుగా హాజరు నమోదు చేయకపోవడాన్ని తీవ్రంగా పరిగణించి వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పిహెచ్ సి లో రోగుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వైద్య సిబ్బంది పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. వివిధ రిజిస్టర్ లను సమగ్రంగా పరిశీలించి అప్డేషన్ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను పరిశీలించి నెల రోజుల్లో సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోకుంటే తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. రాజోలి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసిందని, దాని ప్రకారం సంబంధిత అధికారులు ముందుకెళ్లాలన్నారు. బిఎల్ఓ లకు సమగ్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చి, ఈనెల 26 నుంచి వారి పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఎనిమరేషన్ ఫారాలను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భూభారతి, సాదాబైనామా, తదితర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్ కు సూచించారు. మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో సమీపంలో ఏర్పాటుచేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడి రైతులు, అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.రాజోలి కస్తూర్బా విద్యాలయాన్ని కూడా సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ స్టాఫ్ హాజరు పరిశీలించి, సిబ్బంది వివరాలను అడిగారు. విద్యా సంస్థలు పున ప్రారంభమై రెండు రోజులవుతున్న విద్యార్థులు రాకపోవడమేమిటని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి విద్యార్థులు విద్యాలయంకు వచ్చేలా చొరవ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం కలెక్టర్ అక్కడి పలు విభాగాలను పరిశీలించి అడ్మిషన్ కోసం వచ్చే విద్యార్థుల కోసం వంట చేయకపోవడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాలయంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, అదనపు తరగతి గదుల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా, ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అనంతరం రాజోలి గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి, ఉప సర్పంచ్ సంధ్యారెడ్డి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో సయ్యద్ ఖాన్, మార్క్ఫెడ్ డిఎం చంద్రమౌళి, ఎస్సై గోకారి, తదితరులున్నారు.

# పోలీసుల పక్షపాత వైఖరికి నిరసనగా రెండో రోజు విధుల బహిష్కరణ

**20న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను బహిష్కరిస్తామని ఉమ్మడి జిల్లా న్యాయవాదుల హెచ్చరిక**




**మహబూబ్‌నగర్, జూన్ 16 (మీడియా టుడే ప్రతినిధి )** మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యుడు వి. నరేందర్ నాయక్‌పై నమోదైన అక్రమ కౌంటర్ ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ న్యాయవాదులు వరుసగా రెండో రోజు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఆనంద్‌రావు స్పష్టం చేశారు.మంగళవారం నిర్వహించిన న్యాయవాదుల సర్వసభ్య సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ అసోసియేషన్ సభ్యుడు వి. నరేందర్ నాయక్‌పై రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అక్రమంగా కౌంటర్ కేసు నమోదు చేయడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ "న్యాయవాదులపై పోలీసుల దాడి"గా పేర్కొన్నారు. ఈ చర్యను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు రెండో రోజు కూడా విధులను బహిష్కరించారని తెలిపారు.నరేందర్ నాయక్ తన మిత్రుడి తరఫున వెళ్లిన సమయంలో బద్రు నాయక్ భౌతిక దాడికి పాల్పడ్డాడని, తాను న్యాయవాదినని చెప్పినా దాడి ఆపలేదని పేర్కొన్నారు. ఘటన అనంతరం 100 డయల్ కు ఫోన్ చేసినా పోలీసుల నుంచి స్పందన రాలేదని, అదే రోజు రాత్రి బద్రు నాయక్‌పై ఎఫ్ఐఆర్ నం.325/2026 నమోదు అయినట్లు తెలిపారు.అయితే రెండు రోజుల తరువాత రాజీకి అంగీకరించడం లేదనే కారణంతో బద్రు నాయక్ భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నం.330/2026 కింద నరేందర్ నాయక్‌పై కౌంటర్ కేసు నమోదు చేశారని ఆరోపించారు. బాధితుడైన న్యాయవాదిని భయభ్రాంతులకు గురిచేయడానికే పోలీసులు ఈ చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా న్యాయవాదులు నరేందర్ నాయక్‌పై నమోదైన కౌంటర్ కేసును వెంటనే రద్దు చేయాలని, ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే తప్పుడు కేసు నమోదు చేసిన సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌పై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగుతుందని, ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కూడా బహిష్కరిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా న్యాయవాదులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఆనంద్‌రావు, వైస్ చైర్మన్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి దబ్బుల నర్సింహారెడ్డి, సీనియర్ న్యాయవాదులు చంద్రమౌళి, బెక్కం జనార్దన్, అనంతరెడ్డి, అనిల్‌కుమార్, గడ్డం గోపాల్, నాగేందర్, మనోహర్, నరేందర్ గౌడ్, టి. కృష్ణ, రాజీవ్‌కుమార్, సత్యశీల్, రవికుమార్, శ్రీశైలం తదితరులతో పాటు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత**



**సంగారెడ్డి జిల్లా , మీడియా టుడే బ్యూరో, జూన్16.** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌ను ముదిరాజ్ సంఘ నాయకులు ఆహ్వానించారు. ఈ నెల 19న నిర్వహించనున్న ప్రారంభోత్సవ వేడుకకు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు.సంఘం అధ్యక్షుడు కుంటి మల్లేష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమ వివరాలను తెలిపారు. ముదిరాజ్ సంఘ భవన నిర్మాణం సంఘ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, సంఘ సభ్యులు కుంటి రవి, ఉప్పన్న రాజు, నల్లారు సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 16:**



క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడ్డెర కాలనీ(శివాజీనగర్) గ్రామంలో మంగళవారం డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 60మంది పరీక్షలు చేయించుకున్నారు. నూతన ఎక్స్రే మిషన్ సాయంతో ఎక్స్రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామని.... దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ కుమార్, సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉపసర్పంచ్ బోదాసు రాజేష్, ఏఎంఓ సత్యనారాయణ, పర్యవేక్షకులు మాంకిడి శ్రీనివాస్, మురళీధర్, శ్రీనివాస్, డిపిపియం హరీష్, ఎస్టీస్ ఇమ్రాన్, రేడియోగ్రాఫెర్స్ వికాస్, ఎల్టిలు భూమయ్య, సంతోష్, ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లి ఆలయ ఈవోగా రామ బ్రహ్మచారి

## చంపాపేట్‌కు బదిలీపై వెళ్లిన శశిధర్

**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో/జూన్16.**



బొంతపల్లిలోని శ్రీ భద్రకాళీ వీరభద్రస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా రామ బ్రహ్మచారి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈవోగా పనిచేసిన శశిధర్‌ను హైదరాబాద్ చంపాపేట్ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయానికి బదిలీ చేసినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన రామ బ్రహ్మచారికి ఆలయ సిబ్బంది, భక్తులు శుభాకాంక్షలు తెలిపారు

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొండి

**పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి :ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూన్ 16**




ఇల్లంతకుంట మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.రాజీ పడ దగిన కేసులకు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో క్రిమినల్ కంపోండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు,కుటుంబ, నిర్వహణ కేసులు,వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ దగిన కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.

## బడిబాట కార్యక్రమంలో భాగంగా

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**



జిల్లాలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారీ పిఎస్ వెంకటేశ్వర కాలనీ, పిఎస్ బోయపల్లి పాఠశాల నందు పాల్గొని కొత్తగా ఒకటవ తరగతిలో నమోదైన విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో సీఎంవో సుధాకర్ రెడ్డి ,మహబూబ్నగర్ అర్బన్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ పిఎస్ బోయపల్లి ప్రధానోపాధ్యాయులు హరినాథ్, పిఎస్ వెంకటేశ్వర కాలనీ హెడ్ మాస్టర్ మాధవి మరియు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైపీఎల్ టోర్నమెంట్ విజేతగా

## ప్లే మేకర్స్ క్రికెట్ అకాడమీ

**ఇబ్రహీంపట్నం, జూన్ 16(మీడియా టుడే)**



వైపీఎల్ సీజన్ 13 క్రికెట్ టోర్నమెంట్ ను వెంకీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్ మంగళవారం మన్నెగూడలోని ప్లే మేకర్ క్రికెట్ గ్రౌండ్లో ప్లే మేకర్స్ క్రికెట్ అకాడమీ ఎస్.ఎన్. క్రికెట్ అకాడమీ 30, ఓవర్ల మ్యాచ్ ఆడగా ప్లే మేకర్స్ క్రికెట్ అకాడమీ జట్టు 5 వికెట్లు నష్టపోయి 179 పరుగులు చేశారు. బ్యాటింగ్ కు దిగిన ఎస్.ఎన్. క్రికెట్ అకాడమీ జట్టు 174/8 పరుగులు మాత్రమే చేయగలిగింది. ప్లే మేకర్స్ క్రికెట్ అకాడమీ 5 పరుగుల తేడాతో గెలిచి 13వ సీజన్ విజేతగా నిలిచింది. ప్రిశాంక్ రెడ్డి తుమ్మేటి, 29,(25) విలువైన పరుగులు చేసి బౌలింగ్ లో 6 ఓవర్లలో 15 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుగా నిలిచి ఈ విజయంలో కీలకంగా మారాడు. బెస్ట్ బౌలర్ గా శ్రీమన్ నిలిచాడు. 13వ సీజన్ అవార్డులను సంకల్ప్ స్కూల్ ప్రిన్సిపల్ రాంరెడ్డి, జిట్ట చంద్రశేఖర్ రెడ్డి, విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ యువ రచయిత కొండ్లే రవికుమార్‌కు

## బాలిక చైతన్యశ్రీ బిరుదు ప్రధానం

**కోదాడ, జూన్ 16 (మీడియా టుడే)-:**



కోదాడ పట్టణానికి చెందిన యువ రచయిత, తెలుగు ఎన్నారై రేడియో వ్యాఖ్యాత కొండ్లే రవికుమార్ (దోస్త్ రవీందర్) అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఈనెల 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో ఆన్‌లైన్ కవితల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రవికుమార్ రాసిన కవిత అందరి ప్రశంసలు అందుకుంది. ఈ నేపథ్యంలో సంస్థ ప్రతినిధులు ఆయనకు బాలిక చైతన్యశ్రీ బిరుదును, ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.వి. రత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాతావరణం ఉన్న కోదాడలో ఉంటూ, ఎన్నారై రేడియోలో కవితా లోకం కార్యక్రమ వ్యాఖ్యాతగా అనేక జనహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న రవికుమార్‌కు ఈ పురస్కారం దక్కడం సంతోషకరమన్నారు..

## వరి ధాన్యం కొనుగోలులో జోగులాంబ గద్వాల జిల్లా ముందంజ

**నిరంతర పర్యవేక్షణతో కొనుగోలు ప్రక్రియ విజయవంతం**

**వంద శాతం కొనుగోలు ప్రక్రియ పూర్తి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**జి నాగరాజు (జూన్ 16)**

జోగులాంబ గద్వాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించినట్లు, వంద శాతం కొనుగోలుతో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనతో పాటు అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికార యంత్రాంగం ఆయా కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించడంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేశామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 76 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు మొత్తం రూ.121.18 కోట్ల విలువైన 50,725 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని చెప్పారు. రైతులకు ఇప్పటికే ఈ డబ్బులను చెల్లించడం జరిగిందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ లు, తేమ కొలిచే మీటర్స్, ఎలక్ట్రానిక్ తూకాలు, ప్యాడి క్లీనర్స్, తదితర కొరత లేకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. తరగు, తాలు పేరిట ఎక్కడైనా మిల్లర్లు, ట్రేడర్లు రైతులకు నష్టం చేకూరేలా వ్యవహరించకుండా తగు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యమును కూడా కొనుగోలు చేశామని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు విషయంలో ఇబ్బందులు ఎదురైనప్పుడు వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో వాట్స్అప్ గ్రూపులు ఏర్పాటు చేసి విషయాన్ని తెలుసుకుని, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వంద శాతం పూర్తి చేసేందుకు కృషి చేసిన సంబంధిత అధికార యంత్రాంగానికి, సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను

## పరిశీలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

**- చెరువులో పూడిక తొలగింపు పనులు వేగవంతం.. నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు**

**ఉప్పల్, జూన్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**

హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. సుందరీకరణ పనుల్లో భాగంగా ఇప్పటికే చెరువులోని నీటిని పూర్తిస్థాయిలో తొలగించే ప్రక్రియను పూర్తి చేశారు. ప్రస్తుతం చెరువులో పూడిక తొలగింపు పనులు ఐదు హిటాచీ యంత్రాలతో వేగంగా కొనసాగుతున్నాయి.హెచ్‌ఎంటి నగర్ వైపు నుంచి ఇందిరానగర్ కట్ట వరకు వెళ్లేందుకు ప్రస్తుతం ప్రధాన రహదారిని వినియోగించాల్సి వస్తుండటంతో, పనులు మరింత వేగవంతం చేసేందుకు ఇందిరానగర్ నుంచి హెచ్‌ఎంటి నగర్ వరకు ఎస్‌టీపీ పక్కనుగా యంత్రాలు రాకపోకలు సాగించేలా తాత్కాలిక రహదారి ఏర్పాటు చేస్తున్నారు.అలాగే చెరువులోకి నీరు చేరకుండా ఉండేందుకు పటేల్‌కుంట నుంచి వస్తున్న నీటిని ఇప్పటికే ట్రంక్ లైన్‌లోకి మళ్లించారు.



అయితే నిర్మిస్తున్న తాత్కాలిక రహదారి కారణంగా భారీ వర్షాల సమయంలో ట్రంక్ లైన్ నుంచి నీరు చెరువులోకి వెళ్లకుండా కాలనీల వైపు మళ్లే అవకాశం ఉందని గుర్తించిన సాయిజెన్ శేఖర్, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు .తాత్కాలిక రహదారి కింద పైపులు ఏర్పాటు చేసి నీటి ప్రవా హానికి ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మైనా రిటీ నాయకులు అషు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, బీట్ వ్యవస్థపై సమీక్ష**



**సంగారెడ్డి జిల్లా,**
**మీడియా టుడే బ్యూరో, జూన్16.**

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్, పరిశుభ్రతపై సమీక్ష నిర్వహించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్క నాటిన ఎస్పీ, సిబ్బంది బ్యారక్స్, కేసు రికార్డులు, కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, మిస్సింగ్, లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ఉండాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్‌లలో నిఘా పెంచాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాలు, ముఖ్య ప్రాంతాల్లో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి వారికి భరోసా కల్పించాలని సూచించిన ఎస్పీ, విలేజ్ పోలీసు అధికారులు గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాపిలాన్ డివైస్ ద్వారా వేలిముద్రలను తనిఖీ చేయాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్‌కాప్, ఈ-సాక్ష్య తదితర సాఫ్ట్‌వేర్‌లపై పూర్తి స్థాయి పట్టు సాధించాలని సిబ్బందికి సూచించారు.స్టేషన్ నిర్వహణ సంతృప్తికరంగా ఉందని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. తనిఖీలలో డీఎస్పీ సత్యయ్య గౌడ్, సీఐ నయీముద్దీన్, ఎస్ఐ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీహెచ్ కాలనీలో 'మీ భద్రత' కార్యక్రమం

**- ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు**

**- అనుమానాస్పద ఘటనలపై వెంటనే సమాచారం ఇవ్వాలని సూచన**

**- సెక్టార్-5 డీఐ ఉప్పల్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**ఉప్పల్, జూన్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**

సెక్టార్-5 డీఐ ఉప్పల్ పరిధిలోని ఎస్‌బీహెచ్ కాలనీలో 'మీ భద్రత' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాలనీలో ఏవైనా అనుమానాస్పద పరిణామాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులు సూచనలు చేశారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దిల్ షుక్ నగర్ నుండి మత్స్యగిరి గుట్టకు బస్సు

## సౌకర్యం ఏర్పాటు డిపో మేనేజర్ : సమత

**మీడియా టుడే వలిగొంథ**
**జూన్ : 16**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బయలుదేరే భక్తుల సౌకర్యార్థం దిల్ సుఖ్ నగర్ నుండి దేవస్థానం కొండపైకి రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించుటకు దిల్ సుఖ్ నగర్ డిపో మేనేజర్ సమత తన సిబ్బందితో రూట్ మ్యాప్ పరిశీలన చేస్తూ, దిల్ సుఖ్ నగర్ నుండి ప్రారంభమై ఎల్.బి.నగర్, హయత్ నగర్, పెద్ద అంబర్ పేట్, రామోజీ ఫిల్మ్ సిటి , కొత్తగూడెం, చౌటుప్పల్, నాగారం, వలిగొండ మీదుగా మత్స్యగిరి గుట్ట కు వచ్చుటకు పరిశీలన చేయడమైనది. బస్సులను ఏర్పాటు చేయడం పై ఆలయ నూతన కార్యనిర్వాహణాధికారి కె. వెంకటయ్య హర్షం వ్యక్తం చేస్తూ, భక్తుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వలన దేవస్థానం వచ్చే భక్తులకే గాక చుట్టూ ప్రక్కల గ్రామాలకు కూడా రవాణా సౌకర్యం మెరుగు పడుతుందని తెలుపుతూ డిపో మేనేజర్ సమత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**విద్యార్థుల భవిష్యత్తుకు అండగా ఉంటామని జూపల్లి రమేష్ బాబు హామీ**




**అశ్వారావుపేట ప్రతినిది మధు,జూన్ 16 (మీడియా టుడే):**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని సీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొని విద్యార్థులకు స్వయంగా పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్నారుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.విద్యాభివృద్ధే సమాజాభివృద్ధికి పునాది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని జూపల్లి రమేష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ లీడర్ జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరద నీటి ప్రాంతాల్లో రుతుపవనాలపై

## అవగాహన కార్యక్రమం

**- వాహనదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచన**

**- చిలుకానగర్, ఆదిత్య యూటర్న్ వద్ద పర్యటించిన ట్రాఫిక్ అధికారులు**

**- ఉప్పల్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ఉప్పల్, జూన్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**




వర్షాకాలంలో ప్రజలు, వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీరు నిలిచే ప్రాంతాలైన చిలుకానగర్ టీ జంక్షన్, ఆదిత్య యూటర్న్, స్నేహపురి కాలనీలలో కార్యక్రమాన్ని చేపట్టారు.
చిలుకానగర్ టీ జంక్షన్, ఆదిత్య యూటర్న్ ప్రాంతాలను ట్రాఫిక్-2 డీసీపీ వి. శ్రీనివాసులు, ఉప్పల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ ఎస్. సంపత్ పరిశీలించి, వర్షాకాలంలో పాటించాల్సిన భద్రతా చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.వర్షాల సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.


# ఊట్లలో గ్రామస్థాయి వాలీబాల్ పోటీలు

## ఉత్సాహంగా పాల్గొన్న యువ క్రీడాకారులు



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, జూన్ 16.**
జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల గ్రామంలో గ్రామస్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను కనబరిచారు. పోటీలు ఆసక్తికరంగా సాగగా గ్రామస్థులు వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ నిర్వహణకు జింకల మధు ట్రోఫీని, శంకర్ రెడ్డి వాలీబాల్‌ను విరాళంగా అందజేశారు.టోర్నమెంట్ నిర్వహణలో సుంకరబోయిన అనిల్, చాకలి అరవింద్ కీలక పాత్ర పోషించారు. గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు మరింతగా నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ సమావేశానికి భారీగా హాజరై విజయవంతం చేయాలి: కడియం స్వప్న వెంకట్‌రెడ్డి



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 16:**
నేడు హుజూర్‌నగర్ లో జరిగే నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి గరిడేపల్లి మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వప్న కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూబుధవారం మధ్యాహ్నం 2 గంటలకు హుజూర్‌నగర్‌లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటాలు, నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# అంగన్వాడీలో నాణ్యమైన విద్య





**రాయికల్-మీడియా టుడే-జూన్ 16:**
అంగన్వాడీలో నాణ్యమైన విద్య లభిస్తుందని కౌన్సిలర్ కునారపు మానస అన్నారు. రాయికల్ ఎనిమిదవ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కౌన్సిలర్ కునారపు మానస అంగన్వాడీ ప్రీస్కూల్ పిల్లలకి యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీలో ప్రీస్కూల్ లో నమోదు చేయాలని...పిల్లలకు మానసిక ఒత్తిడి లేకుండా, ఆటపాటలతో విద్యను అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్లు మిట్టపల్లి పద్మ, ఉప్పుల రమాదేవి, దీకొండ ఉమాదేవి, ఆయమ్మ సుభద్ర, స్వరూప, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

**తాట్లవాయిలో....**
మండలంలోని తాట్లవాయి అంగన్వాడి కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ అనూహ్య మాట్లాడుతూ అంగన్వాడి విద్య పిల్లల పట్ల పునాదిగా ఉంటుందని, ప్రైవేట్ స్కూల్లలో పిల్లలకు విద్య మెదడుపై భారం పడి పిల్లల ఎదుగుదలను అనుచుతుందని, ఆడుతూ పాడుతూ విద్య అంగన్వాడిలో అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉపసర్పంచ్ మరుపక నారాయణ, కార్యదర్శి బానవత్ తిరుమల్ నాయక్, అంగన్వాడీ టీచర్లు సుజాత, చిట్టెమ్మ, విజయలక్ష్మి, విజయ, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్లకు అండగా బీఎంఎస్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 16**
భారతీయ జీవిత బీమా రంగంలో పనిచేస్తున్న ఇన్సూరెన్స్ ఏజెంట్లకు భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అండగా ఉంటుందని బీఎంఎస్ జోనల్ జాయింట్ సెక్రటరీ బాలస్వామి తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవనంలో బీఎంఎస్ ఆధ్వర్యంలో అడ్హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలుగా బీఎంఎస్ దేశంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ వారి ప్రయోజనాలను కాపాడుతున్న ప్రముఖ ట్రేడ్ యూనియన్‌గా కొనసాగుతోందన్నారు. 1955 జూలైలో మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్‌లో బీఎంఎస్ స్థాపించబడిందని తెలిపారు.అంచెలంచెలుగా ఎదుగుతూ భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సంఘ్ (బీఎల్ఐఏఎస్) బలోపేతం అవుతోందని, దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఏజెంట్ల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటయ్య, ఆల్ ఇండియా ఈసీ సభ్యులు రంగ రాములు, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, జోనల్ ఈసీ సభ్యులు కృష్ణవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే అడ్హాక్ కమిటీ చైర్మన్ నిరంజన్, జనరల్ సెక్రటరీ తాళ్ల సురేష్, కోశాధికారి కర్ణ జంగయ్య, వైస్ చైర్మన్లు కల్వ ఆంజనేయులు, నిరంజన్ గౌడ్, ఈ. తిరుపతయ్య యాదవ్, సీనియర్ ఏజెంట్లు దస్తగిరి, శేఖర్ రెడ్డి, వెంకటయ్య, జంగయ్య, కొరివి సురేష్, దుగ్గి అశోక్, తిమ్మయ్య, అచ్చంపేటకు చెందిన శ్రీనివాసులు, శేఖర్, కర్ణస్వామి, బాలరాజు, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - చేరికలు, ఉత్తీర్ణత శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 16(మీడియా టుడే):**
జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కళాశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.జిల్లా వ్యాప్తంగా 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు రూ.3.31 కోట్ల వ్యయంతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపడుతున్న విద్యుదీకరణ, మరుగుదొడ్ల మరమ్మత్తులు, నూతన తరగతి గదుల నిర్మాణం, భవనాల మరమ్మత్తులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను కళాశాలల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కళాశాలల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మత్తు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం విద్యార్థుల చేరికలు, ఇంటర్మీడియట్ ఫలితాలు, ఉత్తీర్ణత శాతంపై ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అవకాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల చిన్నారి ఘటన మృగాన్ని ఉరితీయాలి

## - బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

## - మహిళలపై అఘాయిత్యాలకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 16(మీడియా టుడే):**
ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, అనంతరం భవనం పై అంతస్తు నుంచి కిందకు తోసివేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. నిందితుడికి కఠిన శిక్ష విధించడంతో పాటు నడిరోడ్డుపై ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు.పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా సాగిన ర్యాలీ రైల్వే స్టేషన్ ఆవరణకు చేరుకోగా, మహిళా మోర్చా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నప్పటికీ ఇలాంటి అమానుష ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.ప్రతి అంశంపై స్పందించే రాజకీయ నాయకులు, మేధావులు ఈ ఘటనను కూడా తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. చిన్నారిపై అత్యాచారం చేయడమే కాకుండా నాలుగు అంతస్తుల భవనం పై నుంచి కిందకు నెట్టివేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మంలో రౌడీషీటర్‌గా పేరున్న నిందితుడికి రాజకీయ అండదండలు ఉన్నా చట్ట ప్రకారం కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు, లైంగిక నేరాలకు పాల్పడే వారిపై ప్రభుత్వం రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, నాయకురాలు సముద్రాల గాయత్రి, భూక్య స్వాతి, మువ్వ అపర్ణ, పద్మ, కుసుమ భవాని, డోలి కవిత, చంద్రకళ, కొల్లి అనిత తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి

## యూరియా యాప్ ను వెంటనే తొలగించి రైతులకు నేరుగా యురియాను సరఫరా చేయాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 16 :**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తు రైతులను మోసం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని,అలాగే యూరియా యాప్ ను తీసివేసి రైతులకు నేరుగా యూరియా ను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గరిడేపల్లి మండల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసిల్దార్ స్రవంతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా, ఎరువుల ధరలను తమకు ఇష్టం వచ్చిన రీతిగా ప్రతి సంవత్సరం పెంచుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తోందని, రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము నష్టపోతు వ్యవసాయం చేస్తున్నారని ఆయన అన్నారు. పెట్టుబడిదారులకు అంబానీ ఆదానీ ల లాంటి బిల్లియనీర్లకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలను ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇస్తున్న ఏరువుల ధరను ప్రతి సంవత్సరం కొంత సబ్సిడీ ఎత్తివేస్తూ,ధరలను పెంచడం ఏమాత్రం బావ్యంకాదని ఆయన అన్నారు. గతంలో యురియా కావాల్సి వచ్చినప్పుడు రైతులు ఎరువుల షాపుల వద్దకు వెళ్లి తెచ్చుకుని తమ పంట పొలాలకు వేసుకునే వారిని నేడు ఆ పరిస్థితి లేదని యాప్ లను ప్రవేశపెట్టి యాప్ ల ద్వారా యూరియాను సరఫరా చేయటం వలన రైతులకు ఆ టెక్నాలజీ తెలియక యూరియా తెచ్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యూరియా యాప్ ను తీసేసి గతంలో మాదిరిగా యురియాను రైతులకు నేరుగా ఇవ్వాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,త్రిపురం సుధాకర్ రెడ్డి, యడ్ల అంజిరెడ్డి, ప్రతాని సైదులు,హుసేన్, రాచమళ్ళ వెంకన్న,జొన్నగడ్డ తిరపయ్య, ఈద ఆంజనేయులు,ఈద పవన్ తోకల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో అక్షరాభ్యాసం

## పిల్లల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు

## సర్పంచ్ గుడిసె గట్టయ్య



**మంథని జూన్ 16 (మీడియా టుడే ):**
మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో మంగళవారం అంగన్వాడి చిన్నారులకు కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పిల్లలకు అక్షరాలు నేర్పే తొలి బడి అని ఇక్కడే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని ఆయన అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లకు పిల్లలను పంపించాలని సూచించారు. ప్రభుత్వం అందించే బలవర్ధకమైన ఆహారం పిల్లల శారీరక ఎదుగుదలకు ఎంతో అవసరమని ఆయన అన్నారు. అంగన్వాడి పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని దీనిని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తన, అనిల్, రజిత,పద్మ,సంపత్ అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి,ఆశ వర్కర్ పొయ్యిల పుష్ప, ఆయాలు సునీత, లింగమ్మ , అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు అంతరాయం

**కోదాడ, జూన్ 16 (మీడియా టుడే)-:**
నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కోదాడ ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలోని రామ్మూర్తి నగర్ 11 కె. వి ఫీడర్ కు అత్యవసర మరమత్తుల కారణంగా లైన్ మీద ఉన్న చెట్లను తొలగించుట కోసం మరియు అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కోదాడ టౌన్ 3 మరియు 11 ఉత్తమ పద్మావతి నగర్ ఫీడర్స్ విద్యుత్ అంతరాయం ఉండును ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని రామ్మూర్తి నగర్, నయా నగర్, లక్ష్మీపురం కాలనీ, ఉత్తమ్ పద్మావతి నగర్, బాబు నగర,శ్రీమన్నారాయణ కాలనీ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

# హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువుకు కొత్త కళ

## -రూ.37.5 కోట్లతో సుందరీకరణ పనులకు శ్రీకారం

## - ప్రజలకు ఆహ్లాదం పంచేలా ఆధునిక వసతులతో అభివృద్ధి

## -శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూన్ 16 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. నాచారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ.37.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా స్థానికులు ఎదురుచూస్తున్న చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కావడం సంతోషకరమని తెలిపారు. చెరువును కేవలం నీటి వనరుగా కాకుండా ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే ఆధునిక విహార కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు చుట్టూ నడక మార్గాలు, సైకిల్ మార్గాలు, పచ్చదనం అభివృద్ధి, కూర్చునే ప్రదేశాలు, అలంకార విద్యుత్ దీపాలు, పిల్లల ఆట స్థలాలు, ఆహార కేంద్రాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.చెరువు పరిరక్షణతో పాటు వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భ జలాల సంరక్షణకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులు పూర్తయిన తర్వాత హెచ్‌ఎంటీ నగర్ పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు అభివృద్ధితో ప్రాంతానికి కొత్త రూపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



మీడియా టుడే
బుధవారం, జూన్ 17, 2026

# నర్సింగ్ మంగమ్మ మృతి

**బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు**

**మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్ మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరంరెడ్డి శశీబిరెడ్డి**



**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 16:** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నర్సింగ్ మంగమ్మ మృతి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరం రెడ్డి శశీబిరెడ్డి తో కలిసి వారి ప్రార్ధన దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు నర్సింగ్ మంగమ్మ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న నందున బ్లడ్ క్యాన్సర్ తో మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వారి కుమారులు నర్సింగ్ రామకృష్ణ నర్సింగ్ బాలకృష్ణ నర్సింగ్ విజయ్ గార కుంట తండా గ్రామ సామాజిక సేవాకర్త నరేందర్ నాయక్ మరియుగ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి కిందపడి తీవ్ర గాయాల పాలైన గీత కార్మికుడు



**మీడియా టుడే వలిగొండ జూన్ : 16** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామం మధిర ఏడుముట్ల బావి వద్ద గీత కార్మికుడు మాద శ్రీరాములు తండ్రి ముత్యాలు వయసు 58 ఇతను సోమవారం రోజు సాయంత్రం 6:30 గంటకు రోజువారి వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగే క్రమంలో కాలుజారి కింద పడటంతో ఇతని యొక్క కుడి చెయ్యి కుడికాలు విరిగాయి అదే విధంగా తలకు బలమైన గాయాలు అయ్యాయి ఇతని వెంటనే భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని సుప్రజ హాస్పిటల్ కు తీసుకెళ్లారు ఇతనికి ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పలుసం స్వామి లు మండల కమిటీ సభ్యులు జువ్వగాని శ్రీకాంత్ గ్రామ గౌడ సంఘ అధ్యక్షులు నల్ల మాస నరసింహ మార్క సత్యనారాయణ జువ్వ గాని నరసింహ తదితరులు కోరారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, గడువులోపు పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 16)**



వనపర్తి మండలంలోని నాగమ్మ తండా గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం, వీవో భవనాల పనులను పరిశీలించి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఏఈ (పీఆర్) అధికారికి సూచించారు. పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గ్రామ నర్సరీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, నర్సరీ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. మొక్కల సంరక్షణ, వాటి పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫీల్డ్ ఆఫీసర్, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో నర్సరీల పాత్ర కీలకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, ఏఈ (పీఆర్) తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కూడా హాజరయ్యారు.

# "మీ సురక్ష"పై పోలీసుల అవగాహన

**ప్రజల భాగస్వామ్యంతో భద్రతకు భరోసా**

**- రామంతాపూర్ మధురానగర్‌లో సమావేశం నిర్వహించిన పోలీసులు**

**-కాలనీల భద్రత, సహాయక సిబ్బంది వివరాల నమోదుపై అవగాహన**

**-ప్రజల సమస్యలను తెలుసుకున్న అధికారులు**




**ఉప్పల్, జూన్ 16 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రజల భాగస్వామ్యంతో సురక్షిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా చేపట్టిన "మీ సురక్ష" కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ మధురానగర్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాల్గొని కాలనీ వాసులకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. గృహ సహాయకులు, డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది, అద్దెదారుల వివరాల నమోదు, ధ్రువీకరణ ద్వారా కాలనీల భద్రతను మరింత బలోపేతం చేయడమే కార్యక్రమం ఉద్దేశమని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో నీటి నిల్వలు, రోడ్లపై గుంతలు, ఇతర ప్రజా సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. కాలనీ వాసులతో మాట్లాడిన అధికారులు వారి సమస్యలను తెలుసుకుని, ప్రజల సహకారంతో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తామని పేర్కొన్నారు.

# గాలిపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన : సిరిసిల్ల రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు

## ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 16** ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ , ముత్యాల ఎల్లమ్మ , మహా జాతర మంగళవారం రోజు నుండి శు క్రవారం రోజు వరకు ఉండగా సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వర్ రావు , స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ జాతరలో బండ్లు తిరిగే సందర్భంలో మద్యం సేవించి బండ్లు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు , నిర్వహిస్తామని తెలిపారు మంగళవారం రోజు నుండి శు క్రవారం వరకు పోలీస్ పటిష్ట బందోబస్తు ఉంటుందని భక్తులందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినచో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి అభివృద్ధేనా ధ్యేయం:ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 16** కల్వకుర్తినియోజకవర్గఅభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని,ప్రజల సమస్యలపరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నేరుగా తమ సమస్యలను తెలియజేసే అవకాశం కల్పిస్తున్న . వే టు న్యూస్.డయల్ యువర్ ఎమ్మెల్యే'కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తనదృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రహదారులు, తాగునీటిసదుపాయాలు, మౌలికవసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వకట్టుబడి ఉందని చెప్పారు. ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధే తమప్రభుత్వ ప్రధాన లక్ష్యమనపేర్కొన్నారు. 'డయల్ యువర్ ఎమ్మెల్యే'కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి మొత్తం 235 కాల్స్ రాగా,అందులో 62 మంది ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలను నేరుగా మా దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వారి సమస్యలపై వివరణ ఇవ్వడంతో పాటు పరిష్కారానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. కాల్ ద్వారా సంప్రదించలేకపోయిన ప్రజలు నేరుగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సూచించారు. ప్రజలసమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఖాకీ దుస్తుల్లో 'రియల్ హీరో'గా ఎస్సై రమణారెడ్డి..!

**- లక్ష్మీదేవిపల్లిలో చెరగని ముద్ర.. స్పెషల్ బ్రాంచ్‌కు పదోన్నతి బదిలీ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 16(మీడియా టుడే):** సినిమా తెరపై హీరోలను చూసి ఈలలు వేయడం సహజం. కానీ, నిజ జీవితంలో ఖాకీ యూనిఫాం ధరించి ప్రజల భద్రత కోసం అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకోవడం అరుదు. అలాంటి రియల్ హీరోల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి ఒకరు. 2024 ఫిబ్రవరి 15న లక్ష్మీదేవిపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, రెండేళ్లకు పైగా తనదైన ప్రత్యేక శైలిలో విధులు నిర్వహిస్తూ శాఖలోనూ, ప్రజల్లోనూ చెరగని ముద్ర వేశారు. తాజాగా ఆయన జిల్లాలోని కీలక విభాగమైన స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ)కి బదిలీ అయ్యారు. రాజీలేని శాంతిభద్రతల పరిరక్షణ..బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రమణారెడ్డి శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేని వైఖరిని ప్రదర్శించారు. జిల్లా ఉన్నతాధికారుల దార్శనికతకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తూ నేరాల నియంత్రణలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూనే, శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా ఎస్పీతో పాటు పలువురు ఉన్నతాధికారులు అనేక సందర్భాల్లో ప్రత్యేకంగా అభినందించడం విశేషం. ప్రజల మనిషిగా.. సమస్యల పరిష్కారంలో ముందుండి..పోలీస్ విధులను కేవలం స్టేషన్‌కే పరిమితం చేయకుండా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంలో రమణారెడ్డి ప్రత్యేకత చాటుకున్నారు. మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, గొడవలను సామరస్యంగా పరిష్కరించడంలో, కౌన్సెలింగ్ ద్వారా వివాదాలకు ముగింపు పలకడంలో విశేష కృషి చేశారు. దీంతో ఆయన ఒక పోలీసు అధికారిగానే కాకుండా ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఒక కుటుంబంలా భావిస్తూ, వారితో సమన్వయంతో పనిచేయించిన రమణారెడ్డి నాయకత్వ లక్షణాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమిస్తూ స్టేషన్‌ను జిల్లాలోనే ఆదర్శవంతమైన పోలీస్ స్టేషన్లలో ఒకటిగా తీర్చిదిద్దారు. సిబ్బందిని ప్రోత్సహించే ఆయన పనితీరుపై ఉన్నతాధికారులు సైతం ప్రశంసల వర్షం కురిపించారు. స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ.. ఘనంగా వీడ్కోలు..రెండేళ్లకు పైగా లక్ష్మీదేవిపల్లి ప్రజలకు సేవలందించి, ఉన్నతాధికారుల నమ్మకాన్ని చూరగొన్న ఎస్సై రమణారెడ్డికి ఇప్పుడు జిల్లాలో అత్యంత కీలకమైన స్పెషల్ బ్రాంచ్‌లో బాధ్యతలు దక్కాయి. ఇది ఆయన సమర్థతకు లభించిన గుర్తింపుగా పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఖాకీ దుస్తుల్లో రియల్ హీరోగా నిలిచిన రమణారెడ్డికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, తోటి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలుకుతూ, కొత్త బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.



## ఈనెల 20 21 22 తేదీలలో మహబూబ్నగర్లో జరిగే

# కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**గ్రామాలు,ఉపాధిపని ప్రదేశాలలో సంఘంజెండాఆవిష్కరణలు**



**నేలకొండపల్లి జూన్16 మీడియా టుడే ప్రతినిధి** ఈనెల 20, 21, 22 తేదీలలో మహబూబ్నగర్ పట్టణంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం కోరుతూ మంగళవారం మండలంలోని అనేక గ్రామాలలో, ఉపాధి హామీ పని ప్రదేశాలలో సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలలో మహాసభలు జయప్రదం కోరుతూ సంఘం జెండాను ఆవిష్కరించారు. రాయగూడెం గ్రామంలో సంఘం జెండాను సీనియర్ నాయకుడు దుగ్గివెంకటేశ్వర్లు, అప్పలనరసింహపురం గ్రామంలో సంఘం మండల అధ్యక్షుడు దుగ్గి నరసింహారావు, చెరువుమాదారం, భైరవునిపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలలో సంఘం జెండాను సంఘం మండల కార్యదర్శి పెదపాక మల్లేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేసిందని మండిపడ్డారు. అందులో భాగంగానే పని ప్రదేశంలో రెండుపూటలా ఫోటో విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులకు కూలి పెంచాలని, దున్నేవానికి భూమి కావాలని, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధనకై అనేక పోరాటాలను నిర్వహించి ఫలితాలు సాధించిందన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వారి వెన్నంటే ఉంటూ నికరంగా నిలబడుతూ అనునిత్యం పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఉపాధి హామీ పనిలో రెండు ఫోటోల విధానాన్ని రద్దు చేయాలని రోజుకి 600 రూపాయల కూలి చెల్లించాలని, విబిజి రాంజీ బిల్లుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే ఆందోళనలు, పోరాటాలలో వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు షేక్ మహమూద్, బి రెడ్డి యాకయ్య, లింగన్న బోయిన కొండలు, ముక్కరాల నరసింహారావు, కవిత, మధుసూదన్, వేణు, జానమ్మ, సైదులు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 16)**



ప్రభుత్వ పాఠశాలల్లో గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న నూతన విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పంపిణీ చేయుటకు అందిన కొత్త పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను తనిఖీ చేసి, కొందరు విద్యార్థులకు స్వయంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థుల ప్రవేశాలపై కలెక్టర్ ఆరా తీయగా, ప్రస్తుతం 702 మంది విద్యార్థులు ఉన్నారని, నిన్న పాఠశాల పునః ప్రారంభం కాగా ఇప్పటివరకు 65 మంది విద్యార్థులు కొత్తగా చేరారని తెలిపారు. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య వెయ్యి దాటుతుందని భావిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని, ఈ విద్యా సంవత్సరంలో ఈ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రవేశ సమయంలోనే అపార్ (ూూూూూ=) ఐడీలను రూపొందించాలని, యూ-డైస్ (ఖ-ణ×ూజు) పోర్టల్‌లో విద్యార్థుల వివరాలను సకాలంలో నమోదు చేసి నవీకరించాలని సూచించారు. పాఠశాలలకు అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు లేదా ఇతర మౌలిక వసతులు అవసరమైతే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ద్వారా ప్రతిపాదనలు పంపించాలని, వాటికి అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థుల డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్ అంశాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో, ఇంచార్జ్ డిఇఓ యాదయ్య, ప్రిన్సిపల్స్ ఉమాదేవి, చంద్రశేఖర్, ఇతర విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చేల్పూర్ పీహెచ్ సి ఆకస్మిక తనిఖీ

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం - నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 16 :** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలనీ జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరాం స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరాం, డిప్యూటీ డిఎంహెచ్ఐ హుజురాబాద్ డాక్టర్ ప్రభుదాస్ తో కలిసి చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ ల్యాబ్ మరియు ఫార్మసీ ఆపరేషన్ థియేటర్లను పరిశీలించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలని, నార్మల్ డెలివరిస్ ని అయ్యేటటట్లు ప్రోత్సహించాలని, డయాబెటిస్ హైపర్ టెన్షన్ రోగులకు ప్రైవేటు మందులను కాక ప్రభుత్వ మందులను వాడేటట్లు చూడాలని ఆదేశించారు. వర్షాకాలం రాబోతుంది కాబట్టి సీజనల్ వ్యాధుల ప అప్రమత్తత ఉండాలని ఆదేశించారు. ఈరోజు నుండి పక్షం రోజులు డయేరియా అవగాహన కార్యక్రమాలనునిర్వహించాలని, ఆశా కార్యకర్తలు ూ=ూ ప్యాకెట్లను డిస్ట్రిబ్యూట్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డాక్టర్ రాజేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు చివరి దశకు చేరుకున్నాయి

## తహసీల్దార్ రాచకుంట్ల సురేష్

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , జూన్ 16



ఇల్లంతకుంట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనులు దాదాపుగా పూర్తయ్యాయని తహసీల్దార్ రాచకుంట్ల సురేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. రహీంఖాన్‌పేట, దాచారం, అనంతగిరి, పెద్దలింగాపూర్ కేంద్రాల పనులు రెండు మూడు రోజుల్లో పూర్తవుతాయన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు

# నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలి

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం - 58, 34, 6 డివిజన్లలో విస్తృత పర్యటన**

**నగర మేయర్ కూరగాయల ఉమారాణి**



నిజామాబాదు జూన్16 (మీడియా టుడే ప్రతినిధి) నిజామాబాద్ నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో నగర మేయర్ కూరగాయల ఉమారాణి 58, 34, 6 డివిజన్లలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల పరిస్థితి, పారిశుధ్య నిర్వహణ తదితర సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు , కాలనీల్లో పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ప్రజల ఫిర్యాదులను బాధ్యతాయుతంగా స్వీకరించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మేయర్ , నగర అభివృద్ధి , ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారంతో నిజామాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన, ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ పర్యటనలో సంబంధిత డివిజన్ కార్పొరేటర్లు, ఏఎంసి నజీర్ , ఇనాయత్ కరీం , శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు , కాలనీవాసులు పాల్గొన్నారు.

# బేటీ బచావో బేటీ పడావో, మహిళల చట్టాల పైన అవగాహన అక్షరాభ్యాసం కార్యక్రమం లో సర్పంచ్ సిడిపిఓ

**సర్పంచి పూజారి రాజేందర్ జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి**

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 16





గణపురం మండలం, ధర్మరావుపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మరియు జిల్లా సంక్షేమ అధికారి మల్లీ శ్వరి సూచనల మేరకు బేటీ బచావో బేటీ పడావో అవగాహన అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సూపర్వైజర్ శ్రీమతి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ప్రతి బిడ్డకు ప్రాథమిక హక్కు అని, బాలురు -- బాలికలు అనే తేడా లేకుండా ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. బాలికల విద్య కుటుంబాభివృద్ధికి, సమాజ పురోగతికి బలమైన పునాది అని పేర్కొన్నారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఇంచార్జి మిషన్ కోఆర్డినేటర్ శ్రీ క్రిష్ణ మాట్లాడుతూ మహిళల సాధికారత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్యాభివృద్ధి మరియు మహిళల భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. అలాగే మహిళలు మరియు బాలికల కోసం అందుబాటులో ఉన్న 181 మహిళా హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు 14567 సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్‌లిలి సేవలను అవసరమైన సందర్భాల్లో వినియోగించుకోవాలని తెలిపారు.జెండర్ స్పెషలిస్ట్ శ్రీమతి అనూష కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా బేటీ బచావో బేటీ పడావోలి వంటి పథకం బాలికల విద్య, భద్రత మరియు ఆర్థిక భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. కుటుంబాల్లో బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు సూపర్వైజర్ శ్రీమతి లక్ష్మి అమ్మ మాట -- అంగన్వాడి బాట కార్యక్రమం ద్వారా మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది క్రిష్ణ, అనూష, సురేష్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో మీ సురక్ష కార్యక్రమం

**-ప్రజలకు భద్రతపై పోలీసుల అవగాహన**

**-150 మంది కమ్యూనిటీ సభ్యుల పాల్గొనడం**

**-మహిళలు, ప్రజల సమస్యలపై చర్చ**




ఉప్పల్, జూన్ 16 (మీడియా టుడే ప్రతినిధి): మల్లాపూర్‌లోని రహేజా విస్టా పరిధిలో పోలీసులు మీ సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కే. దనుంజయతో పాటు మహిళా పోలీసు సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు భద్రతా జాగ్రత్తలు, మహిళల రక్షణ, పోలీసుల సేవలపై అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల కమ్యూనిటీ పెద్దలు సుమారు 150 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

# నాణ్యమైన ఎరువులువిత్తనాలు రైతులకు సబ్సిడీపై అందించాలి

## మాస్ లైన్ ప్రజాపంథాడిమాండ్



నేలకొండపల్లి జూన్ 16 మీడియా టుడే ప్రతినిధి వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు అవుతున్న రైతులకు సరైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం.స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని.నేలకొండపల్లి తాసిల్దార్ ఎం. రాంప్రసాద్ గారి కి మంగళవారం రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిసిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా )పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు పాల్గొనిమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు స్వామినాథన్ సిఫారసు ఓ2 ప్లస్ 50 ప్రాతిపదికన మద్దతు దర ఇచ్చి రైతులను 2022 కల్లా ధనిక రైతులను చేస్తానని చెప్పిన మాటలు పచ్చి మోసం అని తేలిపోయింది అన్నారు రైతులను ముంచేటువంటి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి 750 మంది రైతులను బలి తీసుకుందన్నారు. హిందూ ఫాసిజం ఒకపక్క కార్పొరేట్ అనుకూల విధానాలతో డబల్ ఇంజన్ సర్కారు ముందుకు పోతుందని విమర్శించారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పూర్తిగా తగ్గించి వాటి ధరను విపరీతంగా పెంచిందన్నారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుండా కేంద్రం నాటకాలు ఆడుతుందని మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన తర్వాత యుద్ధం పేరు చెప్పి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ . నిత్యవసర వస్తువుల రేట్లు పెంచడం మూలంగా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం అత్యంత బాధాకరం. బిజెపి పాలనలో కార్పొరేట్లు బలపడి దేశాన్ని శాసించి స్థాయిలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులు లక్షలాదిగా ఉన్నారని వారి రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పండిన పంటలు నెలలకొద్దీ మార్కెట్లో కాపలా ఉండాల్సిన పరిస్థితి రైతులకు వచ్చిందని వెంకయ్య, హనుమంతరావు అన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రాభిక్షం. పగిడి కత్తులు వెంకటేశ్వర్లు. బందెల వెంకయ్య . తిమ్మిడిహనుమంతరావు.దామల రామదాసు.ఎల్లమ్మ.సుగుణ. తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా పోలీసు పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించిన

# మల్టీ జోన్-2 హైదరాబాద్ ఐజీపీ: షానవాజ్ ఖాసీం, ఐపీఎస్

**బాధితుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి**

**ప్రతి కేసు వివరాలను సకాలంలో సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలి**

**పోలీసు అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శించాలి**

**నూతన సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి**

**శాంతిభద్రతల పరిరక్షణలో వనపర్తి జిల్లా పోలీసుల పనితీరుపై ఐజీపీ ప్రశంసలు**

**వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో ఐజిపి సమీక్ష సమావేశం**




వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 16) ప్రజలకు న్యాయం అందించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి పోలీసులు అండగా ఉన్నారనే నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని మల్టీ జోన్-2 హైదరాబాద్ ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐపీఎస్. పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సత్వర పరిష్కార చర్యలు చేపడుతూ మర్యాదపూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించడం ద్వారా పోలీసు-ప్రజా సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయాన్ని ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐపీఎస్ జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్.తో కలిసి సందర్శించి జిల్లా పోలీసు పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. ఐజీపీ, డీఐజీ లకు పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఐజీపీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో నమోదైన యూఐ, గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, కాంటెస్టెడ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ పోక్సో మరియు ఎస్సీ/ఎస్టీ కేసుల్లో 60 రోజులలోపు దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ప్రతి కేసుకు స్పష్టమైన “ప్లాన్ ఆఫ్ యాక్షన్” ఉండాలని, రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించాలని, రాత్రి గస్తీని మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. లాడ్జీలు, పాత నేరస్తులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాల సందర్శనలకు ప్రాధాన్యత పోలీసు అధికారులు, వీఆర్వోలు, బీట్ అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్ డేటా ఎంట్రీపై ప్రత్యేక దృష్టి పోలీస్ స్టేషన్ రికార్డులను నిరంతరం నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్ఎస్‌లో సకాలంలో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రికార్డుల నిర్వహణలో 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాల నివారణకు చర్యలు సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, రాత్రి గస్తీల ద్వారా ఆర్థిక నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల పనితీరుపై ప్రశంసలు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ చేపడుతున్న చర్యలపై ఐజీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు వనపర్తి డిఎస్పీ, శ్రీ గిరిబాబు ఐజిపి కి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు,అనంతరం ఐజిపి డిఎస్పీ కార్యాలయంలో మొక్కలు నాటారు. గతంలో వనపర్తి ఏఎస్పీగా పనిచేసిన రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) రాజేష్ మీనా, ఐపీఎస్, ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ, గిరిబాబు, జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ,సునంద, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, సుగంధ రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సీసీఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాలాబాద్ ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# పనీ తిరుపై టిపిసిసి చీఫ్, జిల్లా ఇంచార్జి మంత్రి ప్రశంసలు



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్ 16 ఆదిలాలాబాద్ ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పనీ తిరుపై పిసిసి చీఫ్, మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇంచార్జి మంత్రి జుపల్లి కృష్ణ రావు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రశంసలు,అభినందనాలు కురిపించారు.ఆదిలాలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతు సంక్షేమం కోసం బోరాంచు చెస్తున్న క్రుషిని వారు ప్రత్యేకాంగా అభినందించారు.ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 7,680 మంది రైతుల నుంచి 2,23,675 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలులో రైతులు పడుతున్న అవస్థలను తిర్చాడంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి చుపిన చోరవ పట్ల అధికారా,ప్రతిపక్ష పార్టిలు పార్టియు సర్వత్ర అన్ని వర్గాల నుండి ప్రశంసలు వ్యక్తం చెస్తున్నారు. రైతులను మెంపిన్చి ఆందోలనలు చెయకుండ చైర్మన్ బోరాంచు చెసిన కృషి కి ప్రతి ఒక్కరు ఫిధా అయ్యారు అని చెప్పాడంలో సంధేహం లెధు. అదిలాలాబాద్ నియోజక వర్గంలో అన్నీ వర్గాల మద్దతు కుడగట్టు కోవడంలో చైర్మన్ గా బోరంచు భాగా విజయం సాదించారు.ప్రతిపక్ష పార్టిలు రైతు సమస్యల పట్ల విమర్శలూ, ఆందోళనలు చేయకుండా బోరంచు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, మార్క్ ఫైడ్ అధికారులతో కలిసి చేసిన కృషి పట్ల తెలంగాణ ప్రభుత్వం హర్షం వ్యక్తం చెసింధి . భవిష్యతుల్లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి లాంటి నాయకుడు మరింత ఉన్నత పధావిలో ఉండాలని రైతులు కొరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్. జూన్16(మీడియా టుడే):-మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో సమానత్వం తీసుకురావడమే ఈ పథకాల యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

**కళ్యాణ లక్ష్మి,** షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలు పేద కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని కూడా ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, నాయకులు యాదిరెడ్డి, హన్వాడ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నవనీత, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, జె. వెంకటయ్య, సర్పంచులు బొట్టు శ్రీను, దీప్తి రఘురాం గౌడ్, సత్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ, గ్రామ అధ్యక్షులు చెన్నయ్య, రాములు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం, జూన్ 17, 2026

# రాజీ మార్గమే రాజ మార్గం

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 16**



రాజీ మార్గమే రాజ మార్గమని, కోర్టు కేసుల్లో ఇరుపక్షాలు రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి. పి.నీరజ అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు సముదాయంలో సిరిసిల్ల మరియు వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి గారు మాట్లాడుతూ కేసులు పరస్పర అంగీకారంతో పరిష్కారమవడం ద్వారా ప్రజలు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందుతారని తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యులు లోక్ అదాలత్‌లో మరిన్ని కేసులను పరిష్కారానికి పంపేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి.బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జి కార్యదర్శి ఇూూూ శ్రీ. పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు శ్రీ.ఆవునూరి రమాకాంతరావు, శ్రీ.పిట్టల మనోహర్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా పోలీస్ ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు

### విత్తనాల విక్రయాలు చేస్తే ప్రతి ఒక్కరికి బిల్లు పెట్టాలి పోలీసుల హెచ్చరిక

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూన్ 16**



భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో గణపురం మండలంలోని ఫర్టిలైజర్ షాపులలో సీసీఎస్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా షాపులలోని స్టాక్ రిజిస్టర్లు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. గడువు ముగిసిన విత్తన ప్యాకెట్లు, నకిలీ విత్తనాలు, విడి విత్తనాల విక్రయాలు చేయరాదని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని షాపు యజమానులకు సూచించారు.వ్యవసాయదారులను మోసగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా విత్తనాల విక్రయాలు నిర్వహించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.వ్యవసాయదారులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, అనుమానాస్పద విత్తనాల విక్రయాలపై సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, జూన్ 16(మీడియా టుడే)-:**



గ్రామంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఫస్ట్ వార్డ్ నందు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో దెబ్బతిన్న డ్రైనేజీ కల్వర్టు పనులను చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకరించాలని ప్లాస్టిక్ బాటిల్ లు, కవర్ లు,ఇతర వేస్ట్ వస్తువులు డ్రైనేజీ కాలువలో వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. వర్షాకాలం మొదలవడంతో ఇండ్ల చుట్టుపక్కల వ్యర్థాలను తొలగించుకోవాలని వర్షపు నీరు, ప్లాస్టిక్ బాటిల్లు డ్రైనేజీలో వేయడం వలన నీరు డ్రైనేజీలో ప్రవహించకుండా ఇండ్లలోకి చేరి తద్వారా దోమలు కీటకాలు ఇంట్లోకి వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి ఇంటి చుట్టు ప్రక్కల మీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు, నీరు నిల్వ ఉండటం వలన దోమలు చేరి పలు రకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి కాబట్టి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరారు 1వ వార్డు చెరువుకు సమీపంలో ఉండి పైనుండి వర్షపు నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారుకార్యక్రమంలో వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య,దున్నా మనీషా గ్రామస్తులు దాసరి శ్రీను,దోసపాటి వెంకన్న,దున్నా ప్రవీన్, దున్నా శ్రీను, గంటేపంగు సందీప్ తదితరులు పాల్గొన్నారు..

# వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి --

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 16**




మంగళవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులను రాజీ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా లోక్ అదాలత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలను తెలుసుకొని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారి వెంట సీఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎసై రాజు, సిబ్బంది ఉన్నారు.

# జిల్లా లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 826.34 కోట్ల రూపాయల చెల్లింపులు

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 16**



మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి అంకంలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈనాటికి 93,373 మంది రైతుల నుంచి 4,08,008,480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, అందులో 79,147 మంది రైతులకు 826.34 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని ,జిల్లా వ్యాప్తంగా 473 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసి వేశామన్నారు. రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యాన్ని చివరికింది వరకు కొనుగోలు చేస్తామని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# సూర్యవంశీ లియో క్లబ్ ఆఫ్ కోటి (జిల్లా 320-ఐ) అధ్యక్షుడిగా అనిల్

### సికింద్రాబాద్ లయన్స్ భవన్లో జరిగిన ఘన ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్ జూన్ 16 (మీడియా టుడే):**



సూర్య వంశీ లియో క్లబ్ ఆఫ్ కోటి జిల్లా (320ఐ)అధ్యక్షుడిగా అనిల్ సికింద్రాబాద్ లైన్స్ భవన్ లో జరిగిన ఘన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ నాయకులు, లియో సభ్యులు మరియు పలువురు ప్రముఖులు హాజరై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జి.అనిల్ సూర్యవంశీ మాట్లాడుతూ నేటి యువతే రేపటి భారతదేశానికి బలమైన పునాది. యువత సామాజిక సేవలో ముందుండి ప్రజలకు సేవ చేస్తే, దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుంది. ప్రతి యువకుడు సేవా భావంతో ముందుకు వచ్చి దేశ గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం నూతన అధ్యక్షుడికి అందరూ శుభాకాంక్షలు తెలియజేసి, విజయవంతమైన పదవీకాలాన్ని ఆకాంక్షించారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు ఇవ్వాలి

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు టిడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 మీడియా టుడే**

అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టి. రాశీచందర్, జిల్లా కార్యదర్శి ఎండి. షఫీలు కోరారు, మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మెమోరండం అందించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా జర్నలిస్టులు బాధ్యతాయుతమైన సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో విలేకరుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఎలాంటి గౌరవ వేతనం లేకుండానే సామాజిక బాధ్యతతో జర్నలిజం రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు కేటాయిస్తామని ప్రభుత్వల హామీగానే మిగులుతుందన్నారు, సొంత ఇండ్లు లేక, ఇంటి అద్దె భరించలేక జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.,జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆరోగ్య హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి ఆరోగ్య భద్రత కల్పించే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం అవసరమని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వెంటనే ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు హాఫీజ్ ఖాన్, గణపురం శ్రీనివాస్, ఎం. వెంకటేష్, పుటుక అనంతయ్య, మొగులయ్య ఎం రమేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# పోక్సో కేసులో -20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష.

### - రూ.1 లక్ష జరిమానా.

**మహబూబ్‌నగర్. జూన్16(మీడియా టుడే):-**



మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి గౌరవ ప్రత్యేక పోక్సో కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.వివరాల్లోకి వెళితే, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 592/2025 కేసు నమోదు చేయబడింది. లైంగిక దాడికి పాల్పడిన తక్కనపల్లి శివశంకర్, తండ్రి బాల మల్లప్ప, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి కూలీ, ఎదిర గ్రామ నివాసి పై విచారణ చేపట్టబడింది.కేసు దర్యాప్తు అనంతరం నిందితుడిపై పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, మహబూబ్‌నగర్‌లోని ప్రత్యేక సెషన్స్ జడ్జి, రేప్, పోక్సో కేసుల విచారణ కోర్టు న్యాయమూర్తి, తమన్ రాజ రాజేశ్వరి మంగళవారం తీర్పు వెలువరించారు. నిందితుడు నేరం చేసినట్లు రుజువుకావడంతో అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,00,000/- జరిమానా విధించారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా కీలక పాత్ర పోషించిన మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ.విజయ్ కుమార్, ప్రత్యేక ప్రజా అభియోజకులు ఎం.జాన్, కోర్టు లైజన్ అధికారులుగా విధులు నిర్వహించిన బాలకృష్ణ, కృష్ణయ్య, శంకర్, రహీమ్, కేసు డాక్యుమెంటేషన్‌లో సహకరించిన అశోక్ రెడ్డి, సీడీఓ, మహబూబ్‌నగర్ రూరల్ పీఎస్ ల సేవలను జిల్లా పోలీసు శాఖ ప్రశంసించింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ, కోర్టులో సమన్వయం మరియు సమర్థవంతమైన వాదనలు వినిపించిన అధికారులందరినీ మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ .జానకి, ఐపీఎస్ పేరుపేరునా అభినందించారు. బాలలపై జరిగే లైంగిక నేరాల పట్ల జిల్లా పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, ఇలాంటి కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఖబర్దార్ అరవింద్ ఇంకొకసారి తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోము

### తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తాశీ - మానాల మోహన్ రెడ్డి

### రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్



**నిజామాబాదు జూన్16 (మీడియా టుడే ప్రతినిధి):**

నిన్న స్థానిక పార్లమెంట్ సభ్యులు అరవింద్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి పైన మంత్రులపైన తప్పుడు ఆరోపణలు చేసినటువంటి సందర్భంగా అరవింద్ కు సూటిగా కొన్ని ప్రశ్నలు వేస్తున్నాం మీరు మాట్లాడే మాటలు కేవలం పత్రిక సమావేశాల్లో ఆరోపణలు చేయడానికి తప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి పైన మంత్రుల పైన మీరు చేసిన ఆరోపణలు ముమ్మాటికి నిరాధారమైనవి,ఎందుకంటే ఈ రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు వెళ్లి ప్రజలు సంతోషంగా ఉన్న సందర్భంలో ఎక్కడా మాకు పూట్ట గతులు ఉండవు అనే ఉద్దేశంతో మీరు చేస్తున్నటువంటి అసత్య ఆరోపణలు ఇవి ఖచ్చితంగా ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత స్కామ్ లో లేవనే విషయం ఈ దేశంలో తెలిసినటువంటి సందర్భంకానీ ఈరోజు ఉద్యమాలు చేస్తుంటే దాన్ని పక్కన ద్రోవ పట్టించే కార్యక్రమంలో భాగంగా మీరు చేసిరని భావిస్తున్నాం సిగ్గుండాలి,మాట్లాడేటప్పుడు ఒక పార్లమెంట్ సభ్యుడిగా యువతకు మేము ఆదర్శమని చెప్పుకునే మీలాంటి వాళ్లు నీట్ పైన ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు ఎందుకు మాట్లాడలేరు ఆ నీట్ లో జరిగినటువంటి అవినీతి స్కామ్ లు మొత్తానికి మొత్తం బిజెపికి సంబంధించినటువంటి ముఖ్య నాయకుల అనుచరులు ముఖ్య నాయకులే ఉన్నారు. అందులో సాక్షాత్తు ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయాలని ఈ దేశ యువత ఉద్యమాలు చేస్తుంటే తప్పుదోవ పట్టించడానికి ఈ రాష్ట్రంలో బిజెపి ఎంపీగా నువ్వు చేస్తున్న ప్రయత్నం ఏదైతే ఉందో ప్రజలు నమ్మరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ,ముమ్మాటికీ గత వారం పది రోజులుగా మీరు పెట్టినటువంటి రెండు మూడు ప్రెస్ మీటింగ్లలో ముఖ్యమంత్రిని తక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నావు అరవింద్ నువ్వు గుర్తుంచుకో ఆకాశం పైన ఉమ్మేస్తే అది నీ మొహం పైనే పడుతదని గుర్తుంచుకోకపోతే జరిగే పరిణామాలు అన్ని కూడా నిశితంగా ప్రజలు గమనిస్తున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం పని చేస్తున్నారు రాష్ట్రంలో మంత్రులు ఏం పని చేస్తున్నారు కానీ నువ్వు ఇప్పుడు రెండు సంవత్సరాలు గడిచింది పార్లమెంట్ సభ్యుడుగా ఎన్నికై కనీసం మన జిల్లా సమస్యల పైన నువ్వు ఎక్కడ మాట్లాడినటువంటి సందర్భం లేదు కనీసం రాష్ట్ర ప్రభుత్వంతో కూర్చొని నీ పార్లమెంట్ లో ఉన్నటువంటి సమస్యల పైన మాట్లాడే తీరికలేదు గాని కేవలం పోరంబోకు మాటలతో తప్పుడు ఆరోపణలతో పబ్బం గడపాలని చూస్తున్న నీ తీరు ఘరానీయము కచ్చితంగా ఇదే విధంగా కొనసాగితే నీకు త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారు అని అన్నారు, ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత జరుగుతున్నటువంటి అభివృద్ధి విషయంలో కానీ సంక్షేమ విషయంలో కానీ ఎవరు కోషన్ చేసే స్థితిలో లేరు ఇది ఏం కనిపిస్తలేదా మీకు అరవింద్ ఒకపక్క దశాబ్దాల కాలంగా ఉన్నటువంటి ఇబ్బంది ప్రజల ఆకాంక్ష ఏదైతే ఉందో రేషన్ కార్డుల విషయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి ది,అదేవిధంగా ఈ రాష్ట్రంలో సన్న బియ్యం ఇస్తూ ప్రజల అవసరాలను తీరుస్తున్నది ముఖ్యమంత్రి కానీ ఒకపక్క ఈ రాష్ట్రంలో వరి కొనుగోళ్లపై మీరు చేసిన రాద్ధాంతం రాష్ట్ర ప్రజలు గమనించారు ఎక్కడ స్పందన రాకపోవడంతో అర్ధంతరంగా మూసివేసిన చరిత్ర బిజెపి వాళ్ళది ఈ దేశంలో హైయెస్ట్ పాడి కొనుగోలు చేసినటువంటి చరిత్ర ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిది ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గాని మీరు గుర్తుంచుకోవాలిఒకపక్క చెబుతున్నారు ముఖ్యమంత్రి మీకు సిగ్గు లజ్జ శరం ఏమైనా ఉంటే ఈ రాష్ట్రానికి వచ్చే ఫండ్స్ విషయంలో మోడీ తో ఫైట్ చేయండి మీతో కలిసి రావడానికి మేము సిద్ధమని ముఖ్యమంత్రి చెబుతున్న దానిపై మాట్లాడకుండా ఎవరికి వారు మీ దాంట్లో మీకే సైకితలేని వ్యక్తులైన మీరు ఈరోజు ఎవరికివారు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుకుంటూ ఈ ప్రభుత్వాన్ని తప్పుగా చిత్రీకరించే ప్రయత్నాన్ని కచ్చితంగా ప్రజలు మిమ్మల్ని ఎండ కడతారు అన్నారుఖబర్దార్ అరవింద్ ఇంకొకసారి తప్పుడు ఆరోపణలు చేస్తే నీ విజ్ఞతకు ఎందుకంటే తప్పుడు ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. ముఖ్యమంత్రి చేసినటువంటి పనులను ఈరోజు 35 వేల కోట్లు పైన రూపాయలను రైతుల ఖాతాలలో వేసి ధాన్యం కొనుగోలు చేసినటువంటి చరిత్ర ధాన్యం కొనుగోలు చేసిన వారంలో పేమెంట్ చేసిన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది కాబట్టి అభివృద్ధి విషయంలో సంక్షేమల విషయంలో కానీ కాంగ్రెస్ పార్టీ నీలాంటి ఊక దుంకుడు ఉపన్యాసాలకు అసమర్థులైన వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లో మేము వినేది లేదని విషయాన్ని మీకు తెలియజేస్తూ ఒకపక్క ఓట్లు చోరీ చేస్తుంటే మరొకపక్క మీనాక్షి నటరాజన్ లాంటి ఒక గాంధేయవాది తప్పుడు ఆరోపణలతోని ఈ సి నే కొన్న చరిత్ర మీది ఎవరి అవినీతి పరులు ఈ రోజు బెంగాల్లో చేసినటువంటి 20 మంది ఎంపీలను కొనుకున్నది చూడు అది అవినీతి అంటారా ఇంకేమంటారు మీరు చెప్పాలి, అవినీతి గురించి మాట్లాడే నైతికత నీకు ఎక్కడ ఉంది అరవింద్ అవినీతిలో పుట్టి పడినటువంటి వ్యక్తివి నువ్వు నీ పెరుగుదలనే అవినీతితో పెరిగింది నీ ఆస్తులు అన్నీ కూడా అవినీతితోనే వచ్చినాయి ఇవన్నీ గ్రహించకుండా నువ్వు చేస్తున్నటువంటి ఆరోపణలను సరిదిద్దుకోకపోతే నీకు భవిష్యత్తులో దాని పైన ప్రతిఫలం అనుభవించాల్సి ఉంటుంది ఇది కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నిన్ను హెచ్చరిస్తున్నాం అన్నారు

### పత్యేక సమగ్ర సవరణ (SIR) విజయవంతానికి

# బీఎల్‌ఓల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 16**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారుల పాత్ర (బీఎల్ఓలు) కీలకం అని వివరించారు. జూన్ 25 నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ా×= – ాజూవఎఋుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ) ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. మరణించిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని, డూప్లికేట్ ఓట్లను తొలగించి పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమన్నారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని కలెక్టర్ సూచించారు.భారత ఎన్నికల సంఘం జారీ చేసిన డిక్లరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందజేసి, వాటి స్వీకరణకు సంబంధించిన అంగీకార పత్రాన్ని (అక్నాలెడ్జ్‌మెంట్) తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు.అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హుడి ఓటు తొలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (దీూాం) ఇంటింటికీ తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను సేకరిస్తారన్నారు. సేకరించిన సమాచారం ఆధారంగా జూలై 31న ముసాయిదా (ఐతీఖట్) ఓటర్ల జాబితాను అధికారులు ప్రదర్శిస్తారన్నారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, పేర్ల తొలగింపు (లేదా) సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.అక్టోబర్ 1, 2026 నాటికి ఓటర్ల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు.డివిజన్, ఏఈఆర్ఓ స్థాయిలలో కూడా శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఎస్ఐఆర్ లో ఉన్న అన్ని మాడ్యూల్స్ పై బీఎల్ఓలు అవగాహన కలిగి ఉండాలన్నారు. చాలా జాగ్రత్తగా ఎక్కడ కూడా తప్పు జరగకుండా ఈ ప్రక్రియను చేపట్టాలని, ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# గందరగోళంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవం

### ప్లెక్సీల ఖర్చు అభివృద్ధికి పెట్టండి---ఎంపి

### అవసరమైతే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా---ఎమ్మెల్యే



**రాయికల్-మీడియా టుడే-జూన్ 16:**

రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో మంగళవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమం గందరగోళంగా జరిగింది. ఎంపి ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనుచరుల పోట పోటీ నినాదాలతో ప్రాంతమంతా మార్మోగింది. ఎమ్మెల్యే ధర్మాజీపేటకు రెండు గంటల ముందే చేరుకొన్నారు. ఎంపి వచ్చిన తర్వాత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం



తోపులాటల మధ్య గందరగోళంగా జరిగింది. అనంతరం ఎంపి మాట్లాడుతూ 23 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర నిధులలో 20లక్షలు కేంద్రం మంజూరు చేస్తే 3లక్షలు రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయని అన్నారు. ప్లెక్సీలకు పెట్టే ఖర్చు...గ్రామ అభివృద్ధికి పెట్టాలని అన్నారు. దివ్యాంగురాలు ఎంపిని ట్రై సైకిల్ ఇప్పించాలని కోరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సభా మర్యాద లేకుండా ఎంపీ మధ్యలో వెళ్ళడం విడ్డూరంగా ఉందని, ఎంపీ రాక కోసం 2 గంటల పైగా గ్రామస్తులతో కలిసి వేచి చూసామని అన్నారు. బీజేపీ నాయకులు రెచ్చగొట్టే లా స్లోగన్ లు చేశారని...రాజకీయాల్లో లేకముందే మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఫెడరల్ స్ఫూర్తి అనుగుణంగా రాష్ట్రాలకు కేంద్రం నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఎమ్మెల్యే పదవి కంటే ప్రజా సేవే ముఖ్యమని...అవసరం అయితే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటానని అన్నారు. ఎంపీ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి, లైబ్రరీ చైర్మెన్ సంగనబట్ల దినేష్, కాటిపెల్లి గంగారెడ్డి, ఆకుల మహేష్, ఏనుగు ముత్యం రెడ్డి, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, మోర హనుమండ్లు, సంధ్యరాణి, సురేందర్ నాయక్, యాదగిరి బాబు, అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.